## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 103 | ఆదివారం, జూలై 14, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2

# కాలేజీల్లో మోరల్ పోలీసింగ్

పోలీసులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం .. కేరళలో మాదిరి ఇక్కడ ఏర్పాటు

సమాజంలో పెడధోరణులకు సాంకేతికత ఓ కారణం

పిల్లలకు మొబైల్‌ఫోన్లు దూరంగా ఉంచితే సమస్యలు నివారించవచ్చు

నియోజకవర్గానికో స్టేడియం ఏర్పాటు చేస్తామని వెల్లడి



హైదరాబాద్: కళాశాలల్లో మోరల్ పోలీసింగ్‌ను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అన్ని ఇంటర్మీడియెట్, డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరిస్తే.. దుష్ఫలితాలను నివారించుకోవచ్చన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులను వలంటరీ పోలీసింగ్‌కు కోసం వినియోగించుకోవాలని సూచించారు. శనివారం జేఎన్‌టీయూలో వలంటరీ పోలీసింగ్ వ్యవస్థపై నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమాజంలో పెడధోరణులు పెరగడానికి సాంకేతికత ఓ కారణమన్నారు. పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా పెడితే.. చాలావరకు సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఉమ్మడి కుటుంబాలు చిన్నారుల మానసిక దృఢత్వానికి తోడ్పతాయని, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలకు కారణమని వ్యాఖ్యానించారు.

### డ్రగ్స్ రహిత సమాజం కోసం..

డ్రగ్స్ నిర్మూలనపై సీరియస్‌గా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మత్తు పదార్థాలతో జరిగే నష్టాల గురించి పాఠశాలలు, కళాశాలల్లో పాఠ్యాంశంగా బోధించడంతోపాటు నైతిక పోలీసింగ్‌ను నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించినట్లు తెలిపారు. బడులు, కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ అవసరం ఎంతో ఉందని తెలిపారు. వారితో పోలీసులకు సమాచారం చేరవేసే వ్యవస్థను తయారు చేసుకుంటే.. తెలంగాణను డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా మార్చవచ్చని చెప్పారు. డ్రగ్స్‌పై ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందంటూ 'మీ అన్నగా పిలుపునిస్తున్నా...

(మిగతా 2వ పేజీలో)



# బీసీ కుల గణనకు కార్యాచరణ

## బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నల్లగొండ/ నల్లగొండ రూరల్: బడుగు, బలహీన వర్గాలకు మేలు జరిగే విధంగా బీసీ కుల గణనకు అసెంబ్లీలో తీర్మానం చేసి జీవో కూడా విడుదల చేశామని, రాహుల్‌గాంధీ చెప్పినట్లుగా ఎవరి వాటా ఎంత.. ఎవరి సంఖ్య ఎంత అనే విధంగా కార్యాచరణ చేపట్టే ఆలోచన చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి శనివారం నల్లగొండ పట్టణంలో సావిత్రిబాయి, జ్యోతిబాఫ%చీ%లే విగ్రహాలను ఆవిష్కరించి అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. బీసీల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో 80 కోట్లతో గురుకుల భవనాలు ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు బీసీ జన గణనకు కృషి చేయాలని కోరారు.

### ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించాం..

ఆర్టీసీలో 3,035 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కార్మికుల సంక్షేమంలో భాగంగా

(మిగతా 2వ పేజీలో)



# సీఎం చంద్రబాబుకు వినతుల వెల్లువ

**ప్రతి శనివారం మంగళగిరిలోని టీడీపీ ఆఫీసుకు చంద్రబాబు**

**ఇవాళ కూడా చంద్రబాబు కోసం భారీగా తరలివచ్చిన ప్రజలు**

**అందరితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో వందల మంది నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతులు స్వీకరించారు. ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి వెళుతున్న ముఖ్యమంత్రి... ఈ రోజు ఉదయం కూడా మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ కు వెళ్లారు. తన కోసం వేచి ఉన్న ప్రజలు, కార్యకర్తలను కలిశారు. ముందుగా గేటు వద్ద రాజమండ్రి నుంచి వచ్చిన దివ్యాంగుల నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. అనంతరం మీడియా రూంలో ప్రజలను, కార్యకర్తలను, వివిధ సమస్యలపై వచ్చిన వారిని కలిశారు. ఆరోగ్య సమస్యలు, భూ వివాదాలు, వ్యక్తి గత సమస్యలపై ప్రజలు సీఎంకు విన్నవించారు. ఇక కార్యకర్తలు, నేతలు నామినేటెడ్ పదవుల్లో తమకు అవకాశం ఇవ్వాలని చంద్రబాబును

(మిగతా 2వ పేజీలో)

### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శర్మ లేఖకు స్పందించిన

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ముడసర్లోవ వద్ద
జీవీఎంసీ నిర్మాణాలు చేపడుతున్నారన్న శర్మ

శర్మ లేఖపై జీవీఎంసీ అధికారుల వివరణ కోరిన పవన్ కల్యాణ్

అలాంటి ప్రతిపాదనలేవీ లేవన్న అధికారులు

పరిపాలనకు కొత్త అయిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాజాగా, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ రాసిన లేఖపై పవన్ కల్యాణ్ స్పందించారు. ముడసర్లోవ వద్ద జీవీఎంసీ నిర్మాణాలు పర్యావరణానికి హాని చేస్తాయని శర్మ తన లేఖలో పేర్కొన్నారు. నిత్యం వందలాది మంది ప్రజలు సందర్శించే ముడసర్లోవ పార్కు 105 రకాల పక్షులకు ఆవాస ప్రాంతమని, జీవీఎంసీ ఆ పార్కులో భవనాల నిర్మాణానికి సిద్ధం అవుతోందని వచ్చిన వార్తలను ఉటంకిస్తూ... ముడసర్లోవ పార్కును పరిరక్షించాలని శర్మ కోరారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శర్మ లేఖపై పవన్ కల్యాణ్ జీవీఎంసీ అధికారుల వివరణ కోరారు. ముడసర్లోవ పార్కు వద్ద పర్యావరణానికి నష్టం కలిగించే పనులు చేయవద్దని అధికారులకు నిర్దేశించారు. అయితే, ముడసర్లోవ వద్ద నిర్మాణాలేవీ చేపట్టడంలేదని, అలంటి ప్రతిపాదనలేవీ లేవని జీవీఎంసీ అధికారులు పవన్ కు తెలియజేశారు.





2లో

### బీఆర్ఎస్‌కు మరో షాక్...

# కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి?

సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి
వచ్చిన పటాన్‌చెరు ఎమ్మెల్యే

మంత్రి పొంగులేటి
శ్రీనివాస్‌రెడ్డితో కలిసి రాక

వరుసగా మూడుసార్లు
విజయం సాధించిన మహిపాల్ రెడ్డి

# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై నిరుద్యోగుల నిరసన



ముషీరాబాద్/చైతన్యపురి: పరీక్షల వాయిదాపై జేఎన్టీయూలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నిరుద్యోగులు ఆందోళనకు దిగారు. డీఎస్సీ వాయిదాతో పాటు గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులను పెంచి పరీక్షలు నిర్వహించాలని, గురుకుల ఉద్యోగాలను భర్తీ చేయా లని గత కొన్ని రోజులుగా చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఇప్పటికే నిరుద్యోగ అభ్యర్థులు మండిపడుతున్నారు. తాజా గా సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో విద్యార్థులు శనివా రం రాత్రి ఆందోళనకు దిగారు. సిటీ సెంటర్ లైబ్రరీలో స్వచ్ఛందంగా సమావేశమైన నిరుద్యోగ అభ్యర్థులు భారీ ప్రదర్శనగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌కు చేరుకుని ఆందోళన నిర్వహించారు. అక్కడి నుండి నేరు గా అశోక్ నగర్ క్రాస్ రోడ్స్‌కు వచ్చి బైఠాయించా రు. ఒక్కసారిగా వందలాదిమంది రోడ్డుపై బైఠాయించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అప్రమత్తమైన పోలీసులు రోడ్డుకు ఇరువైపులా రహదారులను మూసివేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. వుయ్ వాంట్ జస్టిస్ సీఎం డౌన్ డౌన్ అంటూ అంటూ నిరుద్యోగ అభ్యర్థులు అర్ధరాత్రి వరకు నినాదాలు చేశారు. సీఎం వ్యాఖ్యలు సరికాదంటూ అటు దిల్‌సుఖ్‌నగర్‌లోని రాజీవ్ చౌక్‌లోనూ శనివారం రాత్రి 10 గంటల నుంచి డీఎస్సీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేయడంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. అర్ధరాత్రి దాటినా ఆందోళన కొనసాగుతోంది.

**నిరుద్యోగుల మొర ఆలకించండి: హరీశ్‌రావు**

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగుల మొర ఆలకించాలని మాజీమంత్రి హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. భేషజాలకు పోకుండా.. వారి జీవితాలు, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపాలన్నారు. గ్రూప్స్ రాసే అభ్యర్థులు, నిరుద్యోగులను చర్చలకు పిలిచి వారి బాధ, డిమాండ్లు అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు.

# తోక చుక్కలు ఢీ కొనడం వల్లే భూమిపైకి నీరు



సకల జీవజాలానికి నీరే ఆధారం. సౌర కుటుంబంలో నీళ్లు ఉన్నట్టు గుర్తించిన ఏకైక గ్రహం భూమి మాత్రమే. అయితే, భూమి మీద నీరు ఏర్పడటానికి గల కారణమేంటన్న అంశంపై ఏండ్లుగా పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. అయితే, ఇప్పటివరకూ ఏ ఒక్క అధ్యయనమూ కచ్చితమైన అభిప్రాయాలను వెల్లడి చేయలేదు. అయితే, అమెరికాలోని మిషిగన్ యూనివర్సిటీ పరిశోధకులు మాత్రం భూమి మీద నీళ్లు ఏర్పడటానికి గల ప్రాథమిక కారణాలను వెల్లడించారు. అంగారకుడు(మార్స్), బృహస్పతి గ్రహాల మధ్య గ్రహశకలాల గొలుసు (ఆస్టరాయిడ్ బెల్ట్) ఒకటి ఉంటుంది. ఆ బెల్ట్‌లో డార్క్ కామెట్స్ (ప్రత్యేకమైన తోకచుక్కలు), 60 శాతం మేర భూమిని పోలిన కొన్ని ఆస్టరాయిడ్లు తిరుగుతూ ఉంటాయి. వీటిలో మంచు రూపంలో భారీ నీటి నిల్వలు ఉన్నట్టు పరిశోధకులు భావిస్తున్నారు. వేల ఏండ్ల కిందట ఈ డార్క్ కామెట్స్, ప్రత్యేక ఆస్టరాయిడ్లు భూమిని ఢీకొట్టడంతో కాలక్రమంలో భూమిపై నీరు ఏర్పడిందని, సన్-వాటర్ సైకిల్‌లో భాగంగా బ్రహ్మాండమైన వానలు పడటంలో నదులు, సముద్రాలు ఏర్పడినట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. దీనిపై మరింత సమాచారం రాబట్టాలంటే లోతైన పరిశోధనలు చేయాల్సి ఉన్నదని పరిశోధనలకు నేతృత్వం వహించిన ఆస్టర్ టేలర్ తెలిపారు. ఈ వివరాలు 'ఐకారస్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

# 17% ఉత్పత్తులకే ఎమ్మెస్పీ


**83% వ్యవసాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ సాయం అవసరం**

**94 శాతం వ్యవసాయ, అనుబంధ**

**ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు దక్కడం లేదు**

**ప్రైవేటు వ్యక్తులూ ఎమ్మెస్పీకి పంటలను కొనేలా చూడాలి**

**కీలక అంశాలు సిఫారసు చేసిన ఎస్బీఐ నివేదిక**




న్యూఢిల్లీ, జూలై 13: దేశంలో 94 శాతం వ్యవసాయ, అనుబంధ రంగాల ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు వర్తించడం లేదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) ఆర్థిక పరిశోధన బృందం నివేదిక పేర్కొన్నది. కనీస మద్దతు ధర వర్తించని పంటలకు మద్దతుగా ప్రత్యామ్నాయ విధానం అమలు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించింది. కేవలం వ్యవసాయ ఉత్పత్తులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటే.. 17 శాతం ఉత్పత్తులకే ఎమ్మెస్పీ వర్తిస్తున్నదని, మిగతా 83 శాతం ఉత్పత్తులకు ప్రభుత్వం సహకారం అందించాలని అభిప్రాయపడింది. ప్రస్తుతం ఉన్న కనీస మద్దతు ధరల విధానంలో అనేక సమస్యలు ఉన్నాయని పేర్కొన్నది.

**ప్రభుత్వ కొనుగోళ్లు అరకొరే**

ప్రభుత్వం 22 పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ కేవలం వరి, గోధుమ, పప్పుధాన్యాలు వంటి ఆరేడు పంట దిగుబడులను మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నట్టు పేర్కొన్నది. మొత్తం వ్యవసాయ, అనుబంధ రంగాల ఉత్పత్తిలో ప్రభుత్వం కొనుగోలు చేసేది కేవలం 6 శాతం మాత్రమేనని తెలిపింది. 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.56.1 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులకు గానూ ప్రభుత్వం రూ.3.4 లక్షల కోట్ల విలువైన దిగుబడులను మాత్రమే కొనుగోలు చేసిందని పేర్కొన్నది. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 71 శాతం వాటా కలిగి ఉన్న కూరగాయలు, పండ్లు, మత్స్య సంపద, లైవ్‌స్టాక్, అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర వర్తించడం లేదని పేర్కొన్నది.

**ఎమ్మెస్పీ దక్కకపోతే పరిహారం ఇవ్వాలి**

పంట దిగుబడులను ప్రైవేటు వ్యక్తులు సైతం ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు లేదా అంతకంటే ఎక్కువకే కొనుగోలు చేసేలా కచ్చితంగా నిబంధన విధించాలని ఎస్బీఐ బృందం సూచించింది. ఒకవేళ ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకు పంటను విక్రయించినప్పుడు నష్టపోయే మొత్తాన్ని రైతులకు నేరుగా ప్రభుత్వం పరిహారంగా ఇచ్చే విధానాన్ని ఈ నివేదిక సిఫారసు చేసింది.

# జమ్ము కశ్మీర్‌లో ఎల్జీకి అదనపు అధికారాలు

## 2019 చట్టంలో కేంద్రం సవరణలు



న్యూఢిల్లీ, జూలై 13: జమ్ము కశ్మీర్‌లో లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేంద్రం మరిన్ని అధికారాలను కల్పించింది. దీనిలో భాగంగా జమ్ము కశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2019లో కేంద్ర హోం శాఖ కొన్ని సవరణలు చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు కొన్ని ముఖ్యమైన అధికారాలను అదనంగా చేర్చింది. ఈ సవరణలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేస్తూ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. త్వరలో జమ్ము కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న క్రమంలో ఎలాగూ బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం లేనందున ముందు జాగ్రత్తగా ముఖ్యమైన పలు అధికారాలను ఎల్జీకి కట్టబెట్టే ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



# కేజ్రీవాల్ ప్రాణాలతో బీజేపీ చెలగాటం

న్యూఢిల్లీ, జూలై 13: ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఆరోగ్యంతో కేంద్రంలోని బీజేపీ చెలగాటం ఆడుతున్నదని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఆరోపించింది. మార్చి నుంచి తీహార్ జైలులో ఉంచిన కేజ్రీవాల్ బ్లడ్ షుగర్ లెవెల్స్ 50 ఎంజీ/డీఎల్ కన్నా తక్కువకు ఐదుసార్లు పడిపోయాయని, ఆయన బరువు సుమారు 8.5 కేజీలు తగ్గిందని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. కేజ్రీవాల్‌కు నిర్బంధం నుంచి విముక్తి కల్పించి సరైన చికిత్స అందించకపోతే ఆయన ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఆయన ఆరోగ్యంపై తీవ్రంగా కలత చెందుతున్నారని, ఆయన ఎందుకు బరువు తగ్గిపోతున్నారో కారణాలు తెలియడం లేదన్నారు.

# కాలేజీల్లో మోరల్ పోలీసింగ్

డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి'అని విజ్ఞప్తి చేశారు.

**క్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు**

తమ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించిందని, అందుకోసం ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్‌లో క్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు ఉంటాయన్నారు. ప్రజాప్రతినిధి అనేది అత్యంత పవిత్రమైన బాధ్యతని, ప్రజా సమస్యలపై ఫోకస్‌గా పనిచేయడం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని చెప్పారు. సమస్యలకు భయపడి పారిపోకుండా, పోరాడాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీకైనా, బిల్ గేట్స్‌కైనా, రేవంత్ రెడ్డికైనా ఉండేది రోజుకు 24 గంటలేనని, రోజుకు 16 గంటలు మీరు ఎంత ఫోకస్‌గా పనిచేస్తే అంత బాగా మీ లక్ష్యాలను చేరుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు డీజీపీ డాక్టర్ జితేందర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణనకు కార్యాచరణ

21 శాతం డీఏ ఇచ్చామని, రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించామని చెప్పారు. నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి 'రాజధాని'ఏసీ బస్, నాలుగు డీలక్స్, ఒక పల్లె వెలుగు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ, అన్ని జిల్లాల నుంచి హైదరాబాద్‌కు ఏసీ బస్సులు నడుపుతామని అన్నారు. నల్లగొండ బస్టాండ్‌లో బస్సులను ప్రారంభించిన అనంతరం మంత్రులు బస్సులో కొద్దిదూరం ప్రయాణించారు. నల్లగొండలో 20 ఎకరాల్లో నూతన బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలని కోమటిరెడ్డి విజ్ఞప్తి చేయగా.. త్వరలోనే బస్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పొన్నం హామీ ఇచ్చారు.

# సీఎం చంద్రబాబుకు వినతుల వెల్లువ

కోరారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో పనిచేసిన బీమా మిత్రలు తమను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని కోరారు. విజయవాడకు చెందిన షేక్ ఆసిన్, మహ్మద్ ఇంతియాజ్ రాజధాని అమరావతి కోసం రూ.1 లక్ష విరాళంగా ఇచ్చారు. ఫర్నిచర్ షాపు నడుపుతున్న వీరు లక్ష విరాళం ఇవ్వడాన్ని చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఆశోక్ బాబు సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

**పాపకు రూ.16 కోట్ల ఇంజక్షన్ కోసం సాయం కోరిన బాధితులు**

గుంటూరుకు చెందిన వెచ్చా ప్రీతమ్ దంపతులు తమ పాప హితైషిని తీసుకువచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఏడాది వయసున్న హితైషి తీవ్రమైన వ్యాధితో బాధపడుతోంది. స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న పాపకు చికిత్స కోసం వారు ముఖ్యమంత్రిని కలిశారు. పాపకు ఉన్న జబ్బు నయం కావాలి అంటే Zolgensma అనే ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. దీని ధర రూ.16 కోట్లు కావడంతో తల్లిదండ్రులు సాయం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఫండ్ రైజింగ్ కార్యక్రమం కూడా చేపట్టారు. మరో నెల రోజుల్లో ఈ చికిత్స అందించాల్సి ఉందని తల్లిదండ్రులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై వెంటనే పరిశీలన జరుపుతామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. అనంతరం తన ఛాంబర్ లో నేతలను చంద్రబాబు కలిశారు. పార్టీ అంశాలపై వారితో చర్చించారు.

# బీఆర్ఎస్‌కు మరో షాక్... కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి?

**సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చిన పటాన్‌చెరు ఎమ్మెల్యే**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాక**

**వరుసగా మూడుసార్లు విజయం సాధించిన మహిపాల్ రెడ్డి**



తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటి వరకు 9 మంది ఎమ్మెల్యేలు 'కారు' దిగి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాజాగా మరో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారని వార్తలు వస్తున్నాయి. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి ఇంటికి వచ్చారు. గూడెం మహిపాల్ రెడ్డి 2014, 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి విజయం సాధించారు. వరుసగా రెండోసారి కాంగ్రెస్ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్‌ను ఓడించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 7 వేల మెజార్టీతో ఆయన విజయం సాధించారు. గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఇటీవల ఈడీ సోదాలు నిర్వహించింది.

**కాంగ్రెస్ నేతల వాట్సాప్ స్టేటస్**

మహిపాల్ రెడ్డి కుమారుడు విక్రమ్ ఈరోజు కాంగ్రెస్ నేతలను తన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకున్నారు. 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డితో పాటు ఇతర కాంగ్రెస్ నేతలతో దిగిన ఫొటోలను స్టేటస్‌గా పెట్టుకున్నారు. రాహుల్ గాంధీ, దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డి ఫొటోలు ఇందులో ఉన్నాయి.

# కంబోడియాలో భారతీయులతో సైబర్ క్రైమ్స్.. చైనీయులతో చేతులు కలిపిన ముఠా అరెస్ట్

ఢిల్లీ: చైనీయులతో చేతులు కలిపి దేశంలో నిరుద్యోగులను మోసం చేస్తూ వారిని కంబోడియాకు పంపిస్తున్న సైబర్ నేరస్థుడు ఎట్టకేలకు పోలీసులు చిక్కాడు. సిరిసిల్లకు చెందిన ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో అబ్దుల్‌ను క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన అ?బ్దుల్ ఆలం.. చైనీయులతో కలిసి దారుణానికి ఒడిగట్టాడు. నిరుద్యోగులను మోసం చేస్తూ వారిని కంబోడియాకు పంపించాడు. కాగా, సిరిసిల్లకు చెందిన ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అబ్దుల్‌ను ఢిల్లీలో సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక, అబ్దుల్ ప్రస్తుతం దుబాయ్‌లో నివాసం ఉంటున్నట్టు సమాచారం. మరోవైపు.. అబ్దుల్ ఇప్పటి వరకు దేశం నుంచి దాదాపు వేయి మందికిపైగా నిరుద్యోగులను కంబోడియాకు పంపినట్టు క్రైమ్ బ్రాంచ్ పోలీసులు చెబుతున్నారు. పలు రాష్ట్రాలకు చెందిన యువకులను కంబోడియాకు పంపి అక్కడ వారితో బలవంతంగా సైబర్ నేరాలు చేయినట్టు పోలీసులు గుర్తించారు. అబ్దుల్ ముఠా చైనీయులతో కలిసి ఇలా నేరాలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ మోసాల్లో సింగపూర్, థాయ్‌ల్యాండ్, బ్యాంకాక్‌కు చెందిన ముఠా హస్తం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. వారి గురించి కూడా పోలీసులు ఆరా తీస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా.. గత కొద్దిరోజుల క్రితం సైబర్ నేరాల్లో భాగమైన భారతీయులను కేంద్రం స్వదేశానికి తరలించిన విషయం తెలిసిందే. ఆపరేషన్ కంబోడియాలో భాగంగా వారిని భారత్‌కు తరలించారు.



## చిట్యాలస్వగ్రామంచేరుకున్న అమెరికా తెలుగు విద్యార్థిమృతదేహం గ్రామంలో అంత్యక్రియలు



(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) చిట్యాల, జులై 13: గోపాలపురం మండలం చిట్యాల స్వగ్రామానికి చేరుకున్న అమెరికా తెలుగు విద్యార్థి మృతదేహం. గత ఐదు రోజుల క్రితం అమెరికాలో చికాగో రాష్ట్రంలో వాటర్ ఫాల్స్ కి వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందిన గద్దె సాయి సూర్య అవినాష్. గ్రామానికి చేరుకున్న సాయి సూర్య అవినాష్ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమైనకుటుంబ సభ్యులు అవినాష్ అంత్యక్రియలు పూర్తిచేసిన గ్రామస్తులు.



## ఆల్ఫోర్స్ లో ఘనంగా మెహందీ వేడుకలు

జనసముద్రం న్యూస్/కరీంనగర్ ప్రతినిధి

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మెహేంది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు వివిధ డిజైన్లలో మెహందీ పెట్టుకొని పెట్టుకొని ప్రదర్శించారు. మెహందీ పెట్టుకున్న విద్యార్థుల పిల్లల చేతులు ఎర్రబడి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయం పండుగలో మెహందీ పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. మెహందీ లేకుండా మన భారత దేశంలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించుకోరని గుర్తు చేశారు.మన భారత దేశ ఆచారాలపై ఆసక్తిని పెంపొందించాలని ఉద్దేశంతో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులచే వివిధ డిజైన్లు పెట్టుకున్న మెహందీ మన సంస్కృతి సాంప్రదాయాలకు గుర్తు చేసే వేడుకలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

జూలై 13 ( జనసముద్రం న్యూస్ చింతపల్లి)

చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ రినెం.336/2024 ఆధ్వర్యంలో బి యన్ రెడ్డి నీలాద్రి హాస్పిటల్స్ మరియు మాల్ పద్మావతి హాస్పిటల్స్ వారి నేతృత్వంలో వైద్య రంగంలో అనుభవం కలిగిన డాక్టర్ల చే చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయబడుతుందని చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..ఈ వైద్య శిబిరంలో బి .పి,షుగర్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయబడుతుందని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కోరారు......



## కానిస్టేబుల్ పాపారావు కుటుంబానికి గూడూరు సర్కిల్ పోలీస్ వారి ఆర్థిక సహాయం

మహా హుబూబా జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 13

గూడూరు సీఐ గన్ మెన్ గా విధులు నిర్వహిస్తు ఇటీవల గూడూరు మండల కేంద్రంలో లార్రి ప్రమాదంలో మరణించిన ధనసరి పాపారావు (2018 బ్యాచ్ ) వారి అధికారులు మరియు తోటి సహోద్యోగులు పాపారావు కుటుంబాన్ని ఆదుకోవాలని సదుద్దేశంతో గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబురావు,ఎస్.ఐ నగేష్, కొత్తగూడ ఎస్.ఐ దిలీప్, గంగారం. ఎస్.ఐ రవి మరియు ఆయా పోలీస్ స్టేషన్ సిబ్బంది అంతా కలిసి రూ. 2లక్షల 10 వేల రూపాయలు విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థిక భరోసా కల్పించారు.దానికి సంబంధించిన చెక్కును ఈరోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్., చేతుల విరీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, సీఐ బాబురావు, సీఐ శరవయ్య, సీఐ ఉపేందర్,ఎస్ఐలు నగేష్, దిలీప్, రవి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్ ని నియమించాలని ప్రజల డిమాండ్



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 13: మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పి.పరమేష్ ని నియమించాలని ప్రజల డిమాండ్(ఆరు సంవత్సరాల నుంచి సీనియర్ అసిస్టెంట్ నియామకం జరగని కార్యాలయం)భూమి, అపార్టుమెంట్ల రిజిస్ట్రేషన్ల కొరకు నిత్యం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వస్తున్న బిల్డర్లు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గత తెలంగాణ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కొరకు శాశ్వత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని నిర్మించాలని ఆదేశాల మేరకు ఏడు సంవత్సరాల క్రితం (01-02-2017) మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వాజ్పేయి నగర్ నెరెడ్మెట్లో శాశ్వత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని నిర్మించి అప్పటి ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ మరియు ఇన్స్పెక్టర్ జనరల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ మంత్రివర్యులైన మొహమ్మద్ అలీ చేతుల మీదుగా ప్రారంభమైన మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం. అప్పటి సబ్ రిజిస్టార్ మోహన్ రిజిస్ట్రేషన్ల రూపేనా ప్రభుత్వానికి రెవెన్యూ వచ్చే విధంగా కృషి చేయటడం, మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి అవార్డు రావటం జేరిగినదని సిబ్బంది తెలియజేశారు. అదేవిధంగా గత ఆరు సంవత్సరాల క్రితం సీనియర్ అసిస్టెంట్ బాధ్యతలు నిర్వర్తించిన రజియుద్దిన్ రిటైర్మెంట్ తదనంతరము నేటి వరకు మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ లేకపోవటం బాధాకరమని, ప్రభుత్వం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారి, జిల్లా రిజిస్ట్రేషన్, మేడ్చల్ అధికారి చొరవ తీసుకొని మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శాశ్వతంగా సీనియర్ అసిస్టెంట్గా పి.పరమేష్ ని నియమించాలని ప్రజలు కోరుచున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి పి.పరమేష్ కి మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా అనుభవం ఉన్నదని అదేవిధంగా తన యొక్క నిస్వార్థ సేవలను ప్రజలకు ఇవ్వటమే కాకుండా నేటివరకు ఒక్క రిమార్క్ లేకుండా పనిచేస్తు ఉన్నారని ప్రజలు, కార్యాలయ సిబ్బంది తెలియజేశారు. మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇన్చార్జి సబ్ రిజిస్టార్గా కొనసాగిన వేల ఉదయము 9:30 గంటల రిజిస్ట్రేషన్లను ప్రారంభించి సాయంకాలం నాలుగు గంటలలోపు రిజిస్ట్రేషన్ల ప్రక్రియని ముగిస్తు, రిజిస్ట్రేషన్ ల దస్తావేజుల స్కానింగ్ ని కూడా పూర్తి చేయటం సంతోషకరంగా ఉందని ప్రజలు, బిల్డర్లు తెలియజేశారు. ఇటువంటి వ్యక్తి మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శాశ్వత సీనియర్ అసిస్టెంట్ గా నియమితులైతే ప్రజలకు మరింత సేవలందిస్తారని, ఈటువంటి అధికారి మాకు కావాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకోవడం కోసమేరుపు. కావున ఇకనైనా జిల్లా అధికారి మేడ్చల్తో పాటు ప్రభుత్వ అధికారులు వెంటనే పి.పరమేష్ ని శాశ్వత సీనియర్ అసిస్టెంట్గా మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నియమించాలని ప్రజలు కోరుచున్నారు. గత 23 సంవత్సరాల అనుభవం ఉన్న పరమేష్ లాంటి వ్యక్తులే ఇక్కడ సీనియర్ అసిస్టెంట్ గా నియమితులైతే మల్కాజ్గిరి కార్యాలయాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళగలరని అధికారులు గమనించాలని అప్పుడే ప్రభుత్వానికి, ప్రజలకు నిస్వార్థ సేవలు అందుతాయని ప్రజలు తెలియజేశారు. నూతన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇకనైనా మంచి అధికారి అయిన పి.పరమేష్ ని సీనియర్ అసిస్టెంట్ గా మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నియమించాలని తద్వారా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని స్థానికులు, బిల్డర్లు, ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

**ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి**

**ప్రతి నెల ఒకసారి ఆసుపత్రి తనిఖీ చేస్తా..**

**ఆసుపత్రికి స్టాప్ సమయానికి రావాలి.**

**హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



జనసముద్రం న్యూస్ /కరీంనగర్ ప్రతినిధి:ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి. ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలి అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో సమీక్ష నిర్వహించిన హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన ఆడబిడ్డకు మగ బిడ్డ పుడితే 12000 ఆడబిడ్డ పుడితే 13000 తో పాటు కెసిఆర్ కిట్టు ను ఇవ్వడం జరిగింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇవ్వటం లేదని వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు రోగులకు మెరుగైన వైద్యంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల 15 నుండి 20 డెలివరీ అయ్యేలా చూడాలని డాక్టర్స్ ని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైకాలజిస్ట్ ఉన్నాడని గ్రామాల్లో ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పై అపనమ్మకం పోవాలంటే డాక్టర్లు తో పాటు ఆసుపత్రి స్టాప్ సమయానికి రావాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల ఒకసారి అకస్మతిగా తనిఖీ చేయడం జరుగుతుందని వారికి తెలియజేశారు. తనిఖీకి వచ్చినప్పుడు సమయానికి రాని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కువ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కాబట్టి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించి వారి నమ్మకం కలిగించాలని కోరారు.డాక్టర్లు కు ఆసుపత్రికి తన సహాయ సహకారాలు తన కృషి ఉంటుందని తెలియజేశారు. రాజకీయాలకతీతంగా నిరుపేదలకు వైద్యం అందించే విషయంలో రాజీ పడేది లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. నేరుగా ఆసుపత్రిలో ఉన్న ప్రతి ఒక పేషంట్ వద్దకు వెళ్లి వైద్యం అందుతుందా లేదా అని వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్య ఉంటే తమ వద్దకు తెలియజేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్టాప్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ




మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 13:పాషా పబ్లిక్ పాఠశాలలో షేర్ అంబ్రెల్ల సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అనే అంశం మీద అవగాహన కార్యక్రమము నర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మల్కాజిగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లేష్ నేరెడ్మేట్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్షేర్ అంబ్రేల్ల సంస్థ ఫౌండర్ విజయ అర్చన పాఠశాల ప్రిన్సిపాల్ నిరీక్షణ్ పాల్గొన్నారు.ఈ కార్య్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.మల్కాజ్గిరి అదనపు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లేష్ మాట్లాడుతూవిద్యార్థులకు పర్యావరణం యొక్క ప్రాముఖ్యత ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్డు సేఫ్టీ మీద అవగాహన కల్పించారు.విద్యార్థులు తమ తల్లితండ్రులకు కూడా వివరించాలని కోరారుఅంతే కాకుండా డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్ లేదా ఆన్లైన్ లో జరిగే మోసాలను పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు.ఎస్ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క ని నాటి దానిని పుస్తకాల వలె జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. విజయ అర్చన మాట్లాడుతూ తమ సంస్థ యొక్క ఉద్దేశం ఒక లక్ష మొక్కలు నాటి పర్యావరణం కాపాడటం అని తెలియజేసి ప్రతి విద్యార్థి కూడా మొక్కలు మరియు వాతావరణం యొక్క ప్రాముఖ్యత ను అందరికీ తెలియజేసి మంచి సమాజం కొరకు పాటుపడాలని తెలియజేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ నిరీక్షణ్ మాట్లాడుతూ ఈరోజు నేర్చుకున్న విషయాలను తల్లితండ్రులకు తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణంలో అధికారులు ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారుఈ కార్యక్రమంలో పాఠశాల డ్యాన్స్ మాస్టర్ నరసింగరావు, సందీప్, సుష్మా, పాల్గొన్నారు

# అల్ఫోర్స్ విద్యాసంస్థలలో మెహందీ సంబరాలు




జనసముద్రం న్యూస్ (హుజురాబాద్) (ఏం. సంపత్) హుజురాబాద్ పట్టణ కేంద్రంలో ఆల్ ఫోర్స్ జీనియస్ స్కూల్లో మెహందీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ గోరింటాకు ప్రత్యేకత.ఆషాడ మాసంలో ఆడవారు ఆనందంగా గోరింటాకును తమ అరచేతులకు అలంకరించుకొని అది ఎర్రగా పండితే ఆనందిస్తారు.గోరింటాకు తన ఐదవతనంగా భావిస్తారు. పార్వతి దేవి ఒకరోజు ఆటలాడుతున్న సమయంలో చిన్న గాయమవుతుంది ఆ గాయం నుండి ఒక రక్తపు బొట్టు భూమిపై పడుతుంది. అది చెట్టుగా పెరుగుతుంది ఆ చెట్టు ఆకులు కొందరు మహిళలు తెంపగా వారి చేతులు ఎర్రగా మారుతాయి అప్పటినుండి ఆడవారు. తమ చేతులకు గోరింటాకును గౌరీ మాత వరప్రసాదంగా భావించి దానిని మంగళప్రదంగా తమ చేతులకు అలంకరించుకుంటున్నారు. ఈ గోరింటాకు గౌరీదేవి అంశతో పుట్టింది కాబట్టి దీనికి గోరింటాకు లేదా గోరింటాకు అనే పేరుతో పిలబడుతుంది ఇది ఆరోగ్యానికి మంచిది కూడా. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మన గౌరవనీయులైన ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అయిన డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారు విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి కార్యక్రమాల వల్ల సృజనాత్మకతను మరియు సాంస్కృతిక మూలాలను ప్రోత్సహించడానికి నిర్వహించబడుతుంది. ఈ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంతోపాటు సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రాధాన్యం ఉన్న ఏకైక సంస్థ ఆల్ ఫోర్స్ విద్యా సంస్థలు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎన్నో రకాల గోరింటాకు డిజైన్స్లు మరియు సంగీతం అంతేకాకుండా నృత్య ప్రదర్శనలు కూడా జరిపారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఆల్ ఫోర్స్ జీనియస్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన బస్సు




యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం టేకులసోమారం వద్ద భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వర్కట్ పల్లి గ్రామానికి చెందిన బంగారి బిక్షపతి టీవీఎస్ ఎక్సెల్ లూనా పై టేకులసోమారం గ్రామానికి వస్తుండగా భువనగిరి-నల్గొండ వైపు వెళ్తున్న బస్సు ఢీకొట్టింది.ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుని 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉద్యమ గాన కోకిల రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకున్న సాతూరి వెంకన్న

ఎల్కతుర్తి జులై 13 జన సముద్రం న్యూస్“ఉద్యమ గానకోకిల” పురస్కారాన్ని అందించి ఘనంగా సన్మానించిన ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈరోజు కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ ఉద్యమ సంస్థ ఆవిర్భావం సందర్భంగాఉద్యమాలకు, పోరాటాలకు ఆయువు పట్టయిన ఉత్తర తెలంగాణ ప్రాంతంలో సహజ వనరులు, నిధులు, ఇసుక, క్వారీ, బొగ్గు, నీళ్లు సమృద్ధిగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంత ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ, సంపదను ఇతర ప్రాంతాలకు తరలించడం అన్యాయమని అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రాంత వనరుల పరిరక్షణ కొరకే తమ సంస్థను ఈరోజు ఆవిర్భవించామని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ గాయకులకు రచయితలకు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఉద్యమ గాన కోకిల పురస్కారాన్ని అందించి ఘనంగా సన్మానించి నందుకు ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్ సంస్థ ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ హృదయపూర్వక ఉద్యమ వందనాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో డాక్టర తిరుపతిప్రొఫెసర్ ఆత్రం భుజంగారావు మానవ హక్కుల వేదిక మేకల చంద్రశేఖర్ యాదవ్



అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్ కార్యదర్శి మార్వాడి సుదర్శన్ రాజోజు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# ఉత్తర్వు 317 బాధితులకు ప్రభుత్వం న్యాయం చేకూర్చాలి.

### స్థానికత ప్రాధాన్యత అంశం పై సబ్ కమిటీ నిర్ణయం తీసుకోవాలి.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 13 జూలైతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం మూలంగా అన్ని ప్రభుత్వ శాఖలలో ఉత్తర్వు 317 ద్వారా ఉద్యోగులు స్థానికతను కోల్పోయి తీవ్ర నష్టానికి గురైన విషయం తెలిసిందే. స్థానికతను కోల్పోయి, తీవ్ర నష్టానికి గురైన వివిధ శాఖల ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించిన కూడా ఫలితం లేకపోయింది. ఉద్యోగుల సమస్యలను పెడచెవిన పెట్టిన గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తగిన గుణపాఠం కూడా చెప్పడం జరిగింది. ఉత్తర్వు 317 బాధితులకు న్యాయం చేకూర్చే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని సబ్ కమిటీ ఏర్పాటు చేసిన విషయం విధితమే. ప్రస్తుతం కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వు 317 జీవోను సవరించి న్యాయం చేయాలని కోరుతూ ప్రభుత్వానికి సుమారుగా 52,235 మంది ఉద్యోగులు, అధికారులు దరఖాస్తులు పెట్టుకున్నారు. వీరిలో సుమారుగా 30 వేల మంది స్థానికత కోల్పోయిన వాళ్లే ఉండడం విశేషం శాఖల వారీగా వచ్చిన అప్లికేషన్లు వివరాలను జీఏడీ (జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్) సెక్రటరీ రఘునందన్ రావు ఆయా శాఖలకు పంపారు. వీటిని పరిశీలించి ఫార్మాట్ ప్రకారం రిపోర్టు ఇవ్వాలని అన్ని శాఖలను ఆయన ఆదేశించారు. ఇప్పటికే 4 సార్లు మంత్రి దామోదర రాజనర్సింహ చైర్మన్ గా మంత్రులు పొన్నం ప్రభాకర్, డి. శ్రీధర్ బాబుతో కూడిన సబ్ కమిటీ సమావేశం అయింది. ఈనెల 18వ తేదీన మరో మారు సబ్ కమిటీ సమావేశం జరగనున్న




నేపథ్యంలో అన్ని శాఖల వివరాలను అందుబాటులో ఉండేలా అధికారులు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. హోం శాఖ, విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖ,హెల్త్ డిపార్ట్మెంట్, రెవెన్యూ శాఖలో నుండి ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం.ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ ఏర్పాటుతో ప్రత్యేక చొరవతో తమ సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తోందని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

# అన్ని వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

### సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి

చిగురుమామిడి:(జన సముద్రం)అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని,సీఎం సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్,నవాబుపేట, గాగిరెడ్డిపల్లె, ఇందుర్తి, రామంచ ముల్కనూర్,పీచుపల్లె సీతారాంపూర్,లంబాడిపల్లె, ఓగులాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు కంది తిరుపతిరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని 17గ్రామాల్లోని 58మంది లబ్ధిదారులకు 10,61,000 (10లక్షల 61వెయ్యి)రూపాయల చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దనే లక్ష్యంతో వారిని ఆదుకునేందుకు సీఎం సహాయ నిధిని అందిస్తుందన్నారు. తక్కువ సమయంలోనే ఎక్కువ మందికి సీఎం సహాయనిధి చెక్కులు వచ్చేందుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు



ఠాగూర్ నరేందర్ సింగ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి షాబొద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, సోషల్ మీడియా మండల కన్వీనర్ బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖల అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,నరాల రాజయ్య, చింతపుల నరేందర్ పటేల్, ఏంద్రా అనిల్,వంటకాల సంపత్ రెడ్డి, పూదరి వేణుగోపాల్ గౌడ్, పీచు మల్లారెడ్డి,తేలు వెంకన్న యాదవ్, చందబోయిన సంపత్ యాదవ్, నాయకులు సాంబారి బాబు,కాత తిరుపతి,గుంటి ఎల్లయ్య, కలువల రాజేశ్వర్ రెడ్డి,బండోజు రాజేందర్, చీకుట్ల సదయ్య,సబ్బని సంపత్,సంతోష్ రెడ్డి,కూతురు రవీందర్ రెడ్డి,మాడ శ్రీనివాస్,వర్కోలు సంతోష్,గట్టు శ్రీనివాస్, కూరెళ్ళ కిషోర్,కిష్టారెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి జేఎన్టీయూలో క్వాలిటీ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ పై ఇంటరాక్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జులై 13 ప్రతీ పేదవాడి బిడ్డ గొప్పగా చదవాలని ఆనాడు వైఎస్ఆర్ ఫీజు రీయింబర్స్ మెంట్ నిర్ణయం తీసుకున్నారు.రకరకాల పరిస్థితులలో ప్రాధాన్యతలు మారి.. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పేరుకుపోయాయి.పాత బకాయిలపై ఎలా ముందుకెళ్లాలనే అంశాన్ని పరిష్కరించే బాధ్యత మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తున్నాం..ఈ అకాడామిక్ ఇయర్ నుంచి ఆన్ టైమ్ లో ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించేందుకు ప్రయత్నిస్తాం..ఫీజు రీయింబర్స్ మెంట్ పై మీకు ఎలాంటి అనుమానం అక్కర్లేదు..ఫీజు రీయింబర్స్ మెంట్ పై త్రిముఖ వ్యూహంతో మా ప్రభుత్వం ముందుకు వెళుతుంది.దేశంలో, ప్రపంచంలో గొప్ప నిర్మాణాలన్నీ ఇంజనీర్లు సృషించినవే..మానవనిర్మిత అద్భుతాలన్నీ ఇంజనీర్లు ఆవిష్కరించినవే...ఇంజనీరింగ్ కాలేజీలు నిరుద్యోగులను ఉత్పత్తి చేసే కర్మాగారంగా మారకూడదు...ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి దేశ భవిష్యత్తును నిర్మించేలా ఉండాలి..అందుకు కావాల్సిన సాయాన్ని అందించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది...కేవలం ఉద్యోగాలను సృష్టించే సంస్థలుగా కాదు.. దేశానికి మేధావులను అందించే సంస్థలుగా ఇంజనీరింగ్ సంస్థలు ఉండాలి.ఇంజనీరింగ్ లో కేవలం కంప్యూటర్ సైన్స్ పైనే కాదు... సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ లాంటి అన్ని రకాల కోర్సులనూ ప్రోత్సహించాలి..స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా టాటా భాగస్వామ్యంతో రూ.2400 కోట్లతో ప్రభుత్వం ఐటీఐల రూపురేఖలు మారుస్తోంది..ఫార్మా, ఐటీ తరువాత ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ ప్రపంచాన్ని నడిపించబోతోంది.యువత కోసం త్వరలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం..ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం..మా ప్రభుత్వానికి భేషజాలు లేవు... నిరుద్యోగులకు మేలు జరిగేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయి.నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో ముందుకెళుతోంది.పదేళ్లు ఉద్యోగాల భర్తీ చేయాలని నిరుద్యోగ యువత కొట్లాడింది...కానీ.. ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం కొన్ని రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఆమరణ దీక్షలు చేస్తున్నారు...త్వరలోనే జాబ్ క్యాలెండర్ ను తీసుకురాబోతున్నాం..యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తాం...విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదు అనేదే మా ప్రభుత్వ విధానం...మేం అధికారంలోకి వచ్చిన మొదటి 30రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేసాం..ఆర్థిక భారం, ఇతర సమస్యలు ఉన్నా... ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది..



## బీఆర్ఎస్‌కు మరో దెబ్బ తగిలింది.

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ కాంగ్రెస్‌లో చేరారు.

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జులై 13శేరిలింగంపల్లి ఎం ఎల్ ఏ ఆరేకెపూడి గాంధీ నేతృత్వంలో పిసిసి అధ్యక్షులు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోనీ తన నివాసంలో వారి చేతుల మీదుగా పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని మరియు ఇతర పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కిపూడి గాంధీ శేర్లింగంపల్లి అభివృద్ధి లక్ష్యంగా దాన్ని ముఖ్య అంశంగా భావించి కాంగ్రెస్ లో చేరారని అదేవిధంగా మేము కూడా పాపిరెడ్డి నగర్ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్లో చేరడం జరిగింది అని అన్నారు. పాపిరెడ్డి నగర్ లో ఎప్పుడు ఏలాంటి సమస్య వచ్చినా పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని శ్రీధర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాలనరసయ్య, డాకూరి అక్కిరెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, శోభా కృష్ణారెడ్డి, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి,కరుణ రెడ్డి, పద్మ,లక్ష్మమ్మ యాదవ్,భూలక్ష్మి మరియు ఇతర కాలనీ వాసులు సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో కాంగ్రెస్ లో చేరడం జరిగింది.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

జనసముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జులై 13

కూకట్ పల్లి 125 – గాజులరామారం డివిజన్ శిరిడి హిల్స్ సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని కలిసి సిసి రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ మరమ్మతులు వంటి మౌలిక వసతుల కల్పనపై వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో 90 శాతం పనులు పూర్తి చేశామని, ఇంకా ఏమైనా పనులు మిగిలిపోయి ఉంటే అతి త్వరలోనే నూతన పనులను చేపట్టి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దు తాన న్నారు. ఈ కార్యక్రమంలో షిరిడి హిల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు డి. బ్రహ్మ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యబాబు, సంయుక్త కార్యదర్శి వేణుగోపాల చారి, కోశాధికారి జి. బాలకిషన్, సభ్యులు శివ, అంకిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎమ్మెల్యే ఎంపీకి ఘన సన్మానం కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ..ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 13 మహబూబాబాద్ నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం14/07/2024, మధ్యాహ్నం 2:30 గంటలకు మహబూబాబాద్ ము న్సిప ల్ పరిధిలోని బాలాజీ గార్డెన్స్ నందు మహబూ బాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళి నాయక్ మరి యు డీసీసీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్ రెడ్డి ఆధ్వర్యం లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కి సన్మాన కార్యక్ర మంబి కలదుకావున ఈ యొక్క కార్యక్రమానికి మహ బూబాబాద్ నియోజ కవర్గ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ,మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షు లు, మాజీ ఎంపీటీసీలు,, జడ్పిటిసిలు,మాజీ సర్పంచులు, యువజన నాయకులు ఎన్ ఎస్ యు ఐ, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయ కులం దరూ పాల్గొనీ విజయవంతం చేస్తారని కోరుకుంటూ..ఘణపురపు అంజయ్య మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు...



## వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడు మృతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 13 ధరణి హాస్పటల్ ముందు కుటుంబం సభ్యులు నిరసన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ మహబూబాబాద్ పట్టణంలో వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది కుటుంబం సభ్యులు వివరాల మేరకు.. డోర్నకల్ మండలం బుర్గంపాడు గ్రామన్నికి చెందిన కొత్త రాంబాబు కుమారుడు కొత్త తనీష్ , వయసు 12 వరిబిజం (హేడోసిర్) సమస్యతో బాధపడుతుంటే, మహబూబాబాద్ సురక్ష హాస్పటల్ చూపెడంగా, డాక్టర్ రామకృష్ణ బాలుడికి ఆపరేషన్ చేయాలని సూచించగా తల్లి తండ్రుల వైద్యులు చెప్పిన డబ్బులను హాస్పటల్ యాజమాన్యానికి అందచేసి సర్జరీ చేయడం డాక్టర్ నిర్లక్ష్యంతో బాలుడు ప్రాణాపాయం స్థితిలో ఉండటం కనిపెట్టిన డాక్టర్ చేతులు దులుపుకోవాలని బాబు వేరే సమస్య ఉందంటూ స్థానిక ధరణి హాస్పిటల్ లో తల్లిదండ్రులకు తెలియకుండా అంబులెన్స్ ద్వారా చెర్పించి బాలుడు తల్లిదండ్రులకు అనుమానం వచ్చి డాక్టర్ ను నిలదీయగా మీకు గోడవ కావాల బాలుడు ఆరోగ్యం కావాల అని చెపుతున్నారు.



## ఆరెంపుల బుచ్చిరాములు మృతికి సంతాపం తెలిపి 50 కేజీల బియ్యం సహాయం చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి,శాంతన్ రామరాజు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 13

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని, 30 వార్డ్, హనుమంతునిగడ్డకు చెందిన ఆరెంపుల బుచ్చిరాములు మృతికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు సంతాపం ప్రకటించారు,కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బుచ్చిరాములు గత 5 క్రితం మరణించడంతో విషయం తెలుసుకున్న శంతన్ రామరాజు దళిత హిందూ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ గొర్రెచిట్టిబాబు, టిపిసిసి ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింగ్రాల రాందాసు,సినీ సంగీత దర్శకులు చుక్క శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకరుల పోరం మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్నారాయణ్ సింగ్, వారి స్వగృహానికి వెల్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపీ 50 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగింది. మృతుడు మహబూబాబాద్ జిల్లా దళిత హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలైన ఇరుకుల లక్ష్మి సోదరుడు కావడం గమనార్హం. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఆరేంపుల బుచ్చిరాములు కుటుంబానికి ప్రభుత్వం నుండి అందే సంక్షేమ



### ప్రజలకు అందుబాటులో ఉండి చట్ట పరిధిలో సమస్యలు పరిస్కారిస్తూ వారి మన్ననలు పొందే లాగా పని చేయడం పోలీసు ప్రధాన లక్ష్యం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 13సిబ్బంది, ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు మెరుగుపర్చడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా పరిధి అన్ని పోలీస్ స్టేషన్స్ లలో సిబ్బందితో ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు పై మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఇందులో ముఖ్యంగా ఫంక్షనల్ వర్టికల్స్ పనితిరు మెరుగు పరచడానికి చేయవలసిన పనులు గురించి సిబ్బంది తో చర్చించారు. 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలనిసైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలనిగంజాయి, గుడుంబా పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాల ని పోలీసులంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చర్చించడం జరిగింది.



### మొహర్రం మాతం ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ రాజేష్ చంద్ర

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో భువనగిరిలో నిర్వహించే మొహర్రం మాతం (ధార్మిక సభల) ఏర్పాట్లను భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర పర్యవేక్షించారు.శనివారం ఖాజీ మొహిల్లాలోని బీబీ కా అశూర్ ఖానా,ఖిల్లా పీర్ల చావడీలను సందర్శించారు.ఈ నెల 17న మాతం ప్రదర్శన కొనసాగే ప్రదేశాలు పీర్ల చావడిలను పరిశీలించారు.సిఐ సురేష్ కుమార్ పాల్గొన్నారు.



### ప్రతి ఇంటికి సగటుగా 4 చెట్లు నాటుదం:కౌన్సిలర్ పంగ రెక్క స్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీలో మొన్నటి ఎండల తో విలవిల లాడిన ప్రజలు అందరు రాబోయే రోజుల్లో కాలుష్య నివారణ కోసం ప్రతి ఇంటికి 4 చెట్లు తమ బాధ్యతగా తీసుకొని విరివిగా చెట్లను నాటలని 8 వ వార్డ్ కౌన్సిలర్ పంగ రెక్కల స్వామి అన్నారు.తన వార్డులో శనివారం రోజున కమిషనర్ సహకారంతో సుమారు ఒక వంద వరకు చెట్లు నాటడానికి గుంతలు తీయించారు.ఇట్టి కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శపియొద్దిన్ సిబ్బంది కృష్ణ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ నాయకులకు నియామక పత్రాల అందజేత చౌటుప్పల్

జనసముద్రం న్యూస్ జులై 13చౌటుప్పల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం రోజున మండలంలోని వివిధ గ్రామాల కార్యవర్గాలు మరియు చౌటుప్పల మున్సిపల్ కమిటీ మరియు అనుబంధ సంస్థల అధ్యక్షులు మండల కమిటీ వారాలను జాతీయ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి నియామక పత్రాలను అందజేసినారు మరియు ఎన్నికైన అధ్యక్షులను కార్యవర్గాలను కుందార కృష్ణ చారి భువనగిరి పార్లమెంటు అధ్యక్షులు ప్రమాణ పత్రము చదివించడం జరిగినది. ఈ సమావేశమునకు సభాధ్యక్షులుగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య గారి అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారా శిక్షణ తీసుకున్న ఎంతో మంది వ్యక్తులు అన్ని వర్గాల నాయకులు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాష్ట్ర మంత్రులుగా కేంద్ర మంత్రులుగా చేసినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది తెలుగుదేశం పార్టీ వివిధ దేశాలలో గుర్తింపు తీసుకొచ్చిన మహా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు తెలంగాణ రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం నుండి జండాలను ఆవిష్కరించి గ్రామ శాఖల అధ్యక్షులు ఎంపిక చేసి పార్టీని బలోపేతం చేయుటకు స్వీకారం చుట్టిన బడుగు లక్ష్మయ్యని ప్రత్యేకంగా అభినందించడం జరిగినది రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను నిలబెట్టి పార్టీకి పూర్వ వైభవం తెచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని విజ్ఞప్తి చేసినారు తెలుగుదేశం పార్టీలో ప్రతి నాయకునికి సముచిత స్థానం తీసుకొచ్చి బీసీలకు మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎంతోమంది సర్పంచులుగా ఎంపీటీసీ సభ్యులుగా జెడ్పిటిసి సభ్యులుగా జిల్లా పరిషత్ చైర్మన్ గా చేసినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ ఈనాడు రాష్ట్రంలోనే తెలుగుదేశం ట్రస్టు ద్వారా ఎంతోమంది పేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించి ఎంతోమందిని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీతో పాటుగా ప్రజాసేవలో కూడా ప్రథమ స్థానంలో ఉంది అని కొనియాడారు అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణమాచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గ్రామ



శాఖలు ఏ విధంగా పనిచేయాలి గ్రామ శాఖల ద్వారా వాటిని బలోపేతం చేసే విధంగా గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యవర్గం మంచి పేరు తెచ్చుకొని ముందుకు వెళ్లాలని కోరినారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ మండల శాఖ ప్రధాన కార్యదర్శి పరకాల వెంకటేశం గౌడ్ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ ఎడ్ల రామిరెడ్డి చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ కార్యదర్శి సిలివెరు రాజు మండల టిడిపి అధికార ప్రతినిధి పాశం రఘుపతి మండల కర్యనిర్వాహక కార్యదర్శి తడక కోటేశ్వర్ ప్రచార కార్యదర్శి గోకినేని కృష్ణ తేజ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి మండల గీతా సెల్ అధ్యక్షులు కంచర్ల మారయ్య మహిళా మండల అధ్యక్షురాలు ఢిల్లీ కళమ్మ గుమ్మడి అంజి రెడ్డి యాట వెంకటేశం బొమ్మిరెడ్డి మల్లారెడ్డి గంగాపురం వెంకటేష్ బండారు శంకరయ్య చెరుకు అశోక్ మున్సిపల్ యువత అధ్యక్షులు బోదుల గణేష్ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనినారు.

## శ్రీచైతన్య విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా మిషన్ ర్యాలీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 13 మహబూబాబాద్ జిల్లా టౌన్ స్థానిక కృష్ణా కాలనీలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు స్మార్ట్ లివినింగ్ ప్రోగ్రాంలోని గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో ద్వారా సమాజానికి మరియు ప్రకృతికి సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటాలని అదేవిధంగా అడవుల శాతం పెంచి ప్రకృతిని సమతుల్యం వివిధ నిదానదాలతో పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అవగాహన పెంచారు. అనంతరం పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ దాసరి మధు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థిని విద్యార్థులకు తరగతి బోధనే కాకుండా సమాజం పట్ల అవగాహన మరియు బాధ్యత నేర్పించాలని సంకల్పంతో ప్రతినెల స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఈ జూన్ మాసంలో గ్రీన్ ఇండియా మిషన్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి వారి వారి బాధ్యతగా ఒక మొక్క నాటాలని సంకల్పించారు. అదేవిధంగా సమాజంలోని వివిధ రంగాల వారికి అవగాహన కల్పించే విధంగా వివిధ ప్లకార్డ్స్ తో నినాదాలు చేస్తూ పురవీధుల గుండా హోరెత్తించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి చాలా సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధిలో భాగంగా సమాజం పట్ల అవగాహన పెంచుతూ చిన్నప్పటినుండి వారిలో బాధ్యతను ఏర్పరిచి మంచి ప్రయోజకులుగా మార్చడమే శ్రీ చైతన్య యాజమాన్యం యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్




డైరెక్టర్ శ్రీవిద్య డీజీఎం చేతన్ జోనల్ కోఆర్డినేటర్ కృష్ణ రావు పాఠశాల డీన్ నరేష్ లక్ష్మీనారాయణ,పీటి యాకన్న ఏవో సుధాకర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.పాఠశాల ప్రిన్సిపల్ దాసరి మధు

## దళిత బంధు పథకంపై ఉన్న ఫ్రీజింగ్ ఎత్తివేయాలి.

### పేరు మార్పిడి తో నైనా పథకం అర్హులకు అందజేయాలి.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 13 జూలైకరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో గల జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక తదితర మండలాలలోని దళితులకు వారి అభ్యున్నతికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అర్హులైన వారందరికీ అందజేయడం లో విఫలం కావడం జరిగింది. పేరు మార్పిడితోనైనా పథకాన్ని అందజేయాలనిప్రస్తుత ప్రభుత్వాన్ని దళిత కుటుంబాలు వేడుకుంటున్నాయి. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ముఖ్యమంత్రితో చర్చలు జరిపి ప్రతి దళిత కుటుంబాన్ని వారి సమస్యలను నేరుగా పరిష్కరించాలని వేడుకుంటున్నారు. స్థానికంగా గత బిఆర్ఎస్ పార్టీ లోని కొంతమంది లీడర్లు కమిషన్లకు కక్కుర్తి పడి వారి నిర్లక్ష్యం మూలంగా పూర్తిస్థాయిలో దళితబందు పథకం అమలు చేయడంలో గత ప్రభుత్వం విఫలమైన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి హుజురాబాద్ నియోజకవర్గం పై ఫోకస్ పెట్టి, దృష్టి కేంద్రీకరించాలని అర్హులు వేడుకొంటున్నారు. కొంతమంది దళిత కుటుంబాలకు దళిత బందు పథకం సగం వరకే లబ్ధి చేకూరడంతో ఎంచుకున్న యూనిట్లకు పెట్టుబడులు పెట్టుకోలేక మూసివేసే ఆలోచనలో ఉన్నారు. దళిత దళిత బంధు పథకం పేరు మార్చి అంబేద్కర్ అభయ హస్తం పేరుతోనైనా సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలో పూర్తిగా అందించేందుకు అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం సన్నాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. దళిత కుటుంబాలు అభివృద్ధిలోకి రావాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత కుటుంబాలను కంటికి రెప్పలా చూసుకోవాలి. వీలైతే హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటించి ప్రతి దళిత కుటుంబాన్ని పరిశీలించి ఆయా కుటుంబాలకు అండగా ఉండాలి. ఎంచుకున్న యూనిట్లనయూనిట్లు మధ్యలో ఆగిపోకుండా వారికి తగిన విధంగా పెట్టుబడుల రూపంలో ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలి. దళిత



కుటుంబాలలో ఎక్కువగా యువత మోటార్ ఫీల్డ్ ను ఎంచుకొని ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం పెట్టుబడులు లేకపోవడంతో దళిత కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఎదురైందని వారు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని దళిత కుటుంబాలు పాడి గేదెలు, బర్లు యూనిట్లుగా ఎంచుకున్నారు. మరికొందరు ఆటోలు, ట్రాక్టర్లు యూనిట్లు గా ఎంచుకున్న విషయం తెలిసిందే.

### నకిలీ విత్తనాలు పురుగు మందులు క్రయవిక్రయాలు జరుపుతున్న సాయిబాబా ట్రేడర్స్ యజమాని.

**అధికారుల ప్రోత్సలంతో నకిలీ విత్తనాల అమ్మకం గంధంపల్లి సాయిబాబా ట్రేడర్స్.**

**నకిలీ కంపెనీల ప్రొడక్ట్స్ అమ్ముతున్న సాయిబాబా ఫెర్టిలైజర్స్ యజమాని పట్టనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు.**

**సాయిబాబా పురుగుమందుల షాపులో రెండు రిజిస్టర్లు మెయింటెనెన్స్ చేస్తున్నారు ఒకటి అధికారులకు చూపించడానికి మరొకటి వడ్డీ వ్యాపారం చేసేందుకు.**




జన సముద్రం న్యూస్ జూలై 13మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో సాయిబాబా ట్రేడర్స్ పెట్టి సైట్స్ అండ్ పెటిలైజర్స్ షాప్ లో నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులు అమ్మకాలు జరుపుతున్నయజమాని అధికారులు వచ్చినప్పుడు ఒక రిజిస్టర్ అమ్మకాలు జరిపినప్పుడు మరొక రిజిస్టర్ రికార్డ్ చేస్తూ రైతులను మోసం చేస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తున్నాడు ఎన్నిసార్లు మందలించిన నా ఇష్టం మీరేం చేసుకుంటారో చేసుకోమని రైతులను బెదిరింపులకు పాల్పడుతున్నాడు గతంలో వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు మామూళ్లతో నోళ్లు మూయించాడు అంటున్నా రైతులు. పంటలు చేతికి వచ్చినప్పుడు కాంటాలలో కూడా మోసం చేస్తూ క్వింటాల క్వింటాలు దోపిడీ చేశాడు. ఇతని దోపిడికి హద్దు అదుపు లేకుండా పోతుంది అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు బయ్యారం సొసైటీ నుంచి రైతుల ఆధార్ కార్డులు తీసుకుని తక్కువ రేట్ కి పిండి కట్టలు 20 20 యూరియా గ్రోమోర్ తీసుకొచ్చి రైతుల దగ్గర ఎక్కువ డబ్బులు తీసుకునేవాడు ఇలా చెప్పుకుంటూ పోతే ఇతని దోపిడీకి హద్దు అదుపు లేకుండా పోతుంది తక్షణమే అధికారులు స్పందించి సాయిబాబా ట్రేడర్స్ పై తనిఖీలు నిర్వహించి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 13జన్నారం మండలంలోని టీజీపల్లి గ్రామం వద్ద చెట్టును కారు ఢీకొన్న ప్రమాదంలో ఒక బాలుడు మృతి చెందాడని స్థానిక పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం నార్నూర్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గోపీచంద్ శనివారం తెల్లవారుజామున మందమర్రిలో జరిగిన ఒక శుభకార్యానికి కుటుంబ సభ్యులతో హాజరై కారులో తిరిగి వస్తుండగా టీజీ పల్లి గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న చెట్టును కారు ఢీకొందన్నారు. దీంతో గోపీచంద్ కుమారుడు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయని తెలిపారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జన్నారం పోలీసులు వివరించారు.



### గొల్లగూడెంలో సాగునీటి కోసం రైతుల కష్టాలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో సాగునీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాలువలో నీరు సరిగ్గా రాకపోవడంతో గ్రామానికి చెందిన రైతులు కాలువలో చెట్లను వ్యర్థాలను తొలగిస్తున్నారు.సంబంధించిన అధికారులు స్పందించి పంట పొలాలకు సాగునీరు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.




## ఏర్పేడు మండలంలో... ఆరేళ్ల బాలికపై... బలరామయ్య (65) రుద్దుడు లైంగిక దాడి

**రెండు రోజుల నుంచి, నొప్పితో బాధపడుతూ ఉండడంతో.. హాస్పిటల్ కి తీసుకెళ్లిన తల్లిదండ్రులు**

**డాక్టర్లు లైంగిక దాడి జరిగిందని నిర్ధారించడం.. పరారీలో అంతకుడు**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 13 జన సముద్రం న్యూస్ తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మూలకండ్రిగ గ్రామంలో ఆరేళ్ల బాలికపై ... బలరామయ్య(65) వృద్ధుడు లైంగిక దాడి..!!బాలికకు చాక్లెట్లు ఆశ చూపి నిర్జన ప్రాంతానికి తీసుకెళ్లి బాలికపై అత్యాచారం రెండు రోజులుగా నొప్పి వస్తుందని బాలిక తల్లిదండ్రులతో చెప్పటంతో.. ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స లైంగిక దాడి జరిగినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం పరారీలో నిందితుడు నిందితుడు కోసం గాలింపు ఈ విషయం ఏపీ సీఎంఓకు తెలియడంతో పోలీస్ వారిని గట్టిగా మందలించినట్లు తెలియడమైనది ఇటువంటి మదమెక్కిన వారిని కఠిన చర్యలతో శిక్షించి ఉరివేయాల్సిందిగా గ్రామస్తులు ప్రజలు కోరుతున్నారు

## అనంతపురంలో.... ఎయిర్ పోర్టు ఏర్పాటుపై రామ్మోహన్ నాయుడు స్పందన.

**-ఎయిర్ పోర్టుకు 1,200 ఎకరాల... భూమి అవసరమవుతుందన్న "రామ్మోహన్ నాయుడు"..**

**-భూమి చూపిస్తే విమానాశ్రయం ఏర్పాటుపై అధ్యయనం చేస్తామని వెల్లడి**

**-ఎయిర్ పోర్ట్ కోసం ఇటీవల "కింజరపు రామ్మోహన్ నాయుడుకి" విన్నవించిన పయ్యావుల కేశవులు**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 13 జనసముద్రం న్యూస్ ఏపీలో కొత్త ఎయిర్ పోర్టులను నిర్మించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాదిస్తోంది. బెంగళూరుకు సమీపంలో ఉండే అనంతపురంను కూడా పరి శీలిస్తోంది. ఈ క్రమంలో కేంద్ర విమా నయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... అనంతపురంలో అనువైన భూ మి చూపిస్తే విమానాశ్రయం ఏర్పాటుపై అధ్యయనం చేస్తామని, తదుపరి కార్యాచరణ చేపడతామని చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటు కోసం 1,200 ఎకరాల భూమి అవసరమవుతుందని అన్నారు. ఉద్యాన ఉత్పత్తుల ఎగుమతుల కోసం అనంతపురంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లాకు చెందిన ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి ఇటీవల చేసిన విన్నపంపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## పోలీసులు అందరూ కేసుల పరిష్కరనికి కృషి చేయాలి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 13ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించినట్లుగా ఏలూరు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.మేరీ ప్రశాంతి తెలియజేశారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మాట్లాడు తూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా నాన్ బెయిలబుల్ వారింట్లు అమలు, సాక్షుల విచారణ, ఖైదీలను ఆన్లైన్ ద్వారా ప్రవేశపెట్టడం, యన్-స్టెప్ ద్వారా సమన్లు అమలు చేయడం మొదలైన విషయాలపై సూచనలు చేశారని, కావున ఏలూరు జిల్లాలోని పోలీసు అధికారులు సంబంధిత కోర్టుల ఆదేశాల ప్రకారం ఆన్లైన్ విధానాన్ని అవలంబించి అలాగే పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలు చేసి సంబంధిత కోర్టులకు సహకరించవలసిందిగా తెలియజేశారు.



## ఏలూరు సర్వజన ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ, రోగుల వార్డుల్లో నెలకొన్న అపరిశుభ్రత పైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆగ్రహం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూలై 12

ఏలూరు:జూలై 13 : జిల్లా కేంద్ర సర్వజన ఆసుపత్రిని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగుల వార్డుల్లో నెలకొన్న దోమలు, అపరిశుభ్రతపైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులను పరామర్శించి, బాగోగులు అడిగి వైద్యం అందుతున్న తీరును తెలుసుకున్నారు. ఆస్పత్రి డిప్యూటీ సూపరెంటెండ్ గారిని పిలిచి వారం రోజుల్లో ఆసుపత్రిలో పరిశుభ్రత పెంచాలన్నారు. ఆస్పత్రికి కావలసిన అన్నిరకాల వైద్యపరికరాల వివారాలు, అంచనా వ్యయం శాంతీనగర్ లోని ఎంపీ కార్యాలయంలో అందజేయాలన్నారు.

## ప్రజలకు సహాయం చేసే సంస్థలకు చేయూతనివ్వండి:-బడేటి రాధాకృష్ణ



జనసముద్రం న్యూస్ ఏలూరుజిల్లా టౌన్ రిపోర్టర్ జూలై 13 వ్యక్తిగత రాగద్వేషాలకు అతీతంగా ప్రజోపయోగ కార్యక్రయాలకు చేయూతనందించాల్సిన ప్రజాప్రతినిధులు కేవలం కక్షసాధింపు చర్యగా ప్రజలకు ఉపయోగపడే వాటిని విధ్వంసం చేయడం ప్రజాగ్రహానికి గురిచేస్తుందన్న వాస్తవాన్ని గుర్తించాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హితవు పలికారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉన్నత ఆశయంతో ముందుకు వచ్చే స్వచ్ఛంధ సంస్థలకు చేయూతనందించాలి కానీ వారిని ఇబ్బందుల పాలు చేసి తద్వారా ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారని ఆయన పేర్కొన్నారు. ఏలూరు అశోక్ నగర్ బ్రిడ్జి వద్ద ఉన్న శాంతివనం శ్మశాన వాటికను శనివారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పరిశీలించారు. ఈ శాంతివనంలో ప్రజలకు ఉపయోగపడేరీతిలో ప్లాష్ స్వచ్ఛంధ సంస్థ ఎన్నో కార్యక్రమాలను నిర్వహించింది. అయితే గత ప్రభుత్వ హయాంలో ప్లాష్ స్వచ్ఛంధ సంస్థపై కన్నెర్రజేసిన మాజీ ప్రజాప్రతినిధి ప్రజలకు ఉపయోగపడే కట్టడాలను కార్పొరేషన్ అధికారులతో కూల్చివేయించారు. అప్పటినుంచి ఈ వ్యవహారం కోర్టులో నడుస్తోంది. కాగా శనివారం శ్మశానవాటికను పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి పూర్తి వివరాలను ప్లాష్ టీంను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆవరణలో మొక్కలు నాటి టీ గార్డ్స్ ఏర్పాటుచేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... దాదాపు వంద సంవత్సరాల చరిత్రగల శ్మశానవాటికలో 20 సంవత్సరాల క్రితం ప్లాష్ స్వచ్ఛంధ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా తీర్చిదిద్దిందని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్లాష్ సంస్థ నిర్వాహకులు యర్రంశెట్టి శ్రీనివాస్ దాతల సహకారంతో ఈ శ్మశానవాటికను అందరికీ ఉపయోగంలో ఉండేలా తీర్చిదిద్దారన్నారు. శ్మశాన వాటిక ఆవరణలో శవ పేటికలు, వాహనాలు అందుబాటులో ఉంచి, ఎవరు ఫోన్ చేసినా వారికి పంపేవిధంగా చర్యలు తీసుకున్నారన్నారు. అయితే 2022 నవంబర్ లో జరిగిన ఓ కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధి హాజరైయ్యారని, ఆ సమయంలో తనకు అవమానం జరిగిందని మనసులో పెట్టుకున్న ఆయన కక్షసాధింపు చర్యగా కార్పొరేషన్ అధికారులను పంపి, శ్మశాన వాటిక ఆవరణలో ఉన్న షెడ్డును కూల్చివేయడంతో పాటు శవపేటికలు, వాహనాలకు నష్టం చేకూర్చారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు చేయూతనందించాలి తప్పా ఈ విధంగా తన స్వార్ధ ప్రయోజనం కోసం సంస్థను నష్టపరచాలని అనుకుంటూ ప్రజలకు ఇబ్బందులు సృష్టించడం భావ్యం కాదన్న విషయం మాజీ ప్రజాప్రతినిధి విస్మరించడం బాధాకరమన్నారు. ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలను ప్రోత్సహించాలి తప్పా వారికి నష్టం జరిగే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. భవిష్యత్ లో ఇటువంటి వాటికి ఎవరూ పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, శాంతివనాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విధ్వంసం విషయం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్ళిందని, వారుకూడా విస్మయం వ్యక్తం చేశారని చెప్పారు. శాంతివనం పునరుద్ధరణకు వారు కూడా పూర్తి సహకారం అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఓబులవారిపల్లి మండలం లో... వారసులు లేకపోతే ఇంటి స్థలాలు కబ్జా

**మునుపు.. చలం పాలెం గ్రామంలో జరగడం, ఇప్పుడు తడికల బయలు గ్రామంలో జరగడం**

**దౌర్జన్యకారులు మాత్రం మేము రెవెన్యూ డిపార్ట్మెంట్ తోను..? హెూమ్ డిపార్ట్మెంట్ తోను...? మాట్లాడుకున్నాం**

**మమ్మల్ని ఆపేదెవరు...? మా వద్ద దణబలం రాజకీయ బలం ఉంది.. అంటూ రెచ్చిపోతున్న దౌర్జన్య కారులు**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 13 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపోడు గ్రామపంచాయతీ తడికలు బైలు గ్రామంలో ల్యాండ్ మాఫియా దౌర్జన్యాలు ఎక్కువగా జరుగుతున్నాయివివరాల్లోకి వెళితే:-దాదాపుగా 20 సంవత్సరాలు మునుపు అదే గ్రామంలో సిబ్యాల రామకృష్ణంరాజు%ష/శీ% శ్యామల వీరికి ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉండేది.. వీరు ఈ గ్రామాన్ని వదిలిపెట్టి28సం,, అయినది మీరు వెళ్ళిన తర్వాత గత 7 సంవత్సరాల ముందు ఆ ఊర్లో ఉన్న పొలాలు మరియు ఇంటి స్థలాలు మొత్తం అమ్ముకున్నారు, ఆ ఊరిలో ఉన్నటువంటి ఆధార్ కార్డు గాని రేషన్ కార్డులు గాని వారికి సంబంధించిన ఎటువంటి ప్రూఫులు ఈ గ్రామం సంబంధించినటి లేవు.. అంతేకాక ఇప్పుడు గ్రామం లోకి వచ్చి ముల్లపాటి వెంకట్ రాజు(70)సం,, ఆయనకి ముగ్గురు కూతుర్లు అందరూ బయట ఉన్నారు, ఇదే అదును చూసుకొని అతని లేని చూసి జెసిపి పెట్టి నాలుగు సెంట్లు ఇంటి స్థలాన్ని దౌర్జన్యంగా క్లీన్ చేయడం జరిగినది. అది తెలుసుకున్న ఆ పెద్దాయన ఊర్లో తన బంధువులకు ఫోన్ చేయగా శివ అనే అబ్బాయి ఆ దౌర్జన్యకారులని అడగడానికి వెళితే అతను మిదికి కొట్టడానికి వచ్చిన సిబ్యాల ఆనందు మరియు సిబ్యాల మోహన్ వాళ్ల దౌర్జన్యం చూసి భయపడి పెద్దాయన వెంకట్రాజు ఫోన్ చేయగా తాను విఆర్ఓ నరసింహులు ఫోన్ చేయడం జరిగినది, అతను రెవిన్యూ డిపార్ట్మెంట్ అయినా వీఆర్ఏని పంపడం జరిగినది. అయినను వారు ఇతను మాటలు పట్టించుకోకుండా... మేము ఎమ్మార్వో తో మాట్లాడారు ఓబులవారిపల్లి ఎస్సై తో మాట్లాడాము సీఐతో మాట్లాడాము అని ఆ పెద్దాయనతో ఫోన్ చేసి చెప్పాడని... ఆ పెద్దాయన వెంకట్ రాజు చెప్పడం జరిగినది. దీనిబట్టి చూస్తే ఎవరు ఎంత పుచ్చుకున్నారో తెలియడం లేదు అంటున్నా బాధ్యతలు... నాకు న్యాయం జరగకపోతే పోలీస్ డిపార్ట్మెంట్ మీద రెవెన్యూ డిపార్ట్మెంట్ మీద ప్రైవేట్ కోర్టును ఆశ్రయించి నా ఇంటి జాగాలో నేను పురుగుల మందు తాగి చస్తాను అని చెప్పుకొచ్చారు.. ఇటువంటి దౌర్జన్యకారులకు వత్తాసు పలకడం ఎంత మాత్రం సమంజసము.. డిపార్ట్మెంట్ వారు ఆలోచించాలి, ఇటువంటి వారిని గ్రామాల్లో చిచ్చు పెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని పెద్దాయన వెంకట్ రాజు చెప్పుకొచ్చారు

## శ్రీ రాముడు అవతారంలో జగన్నాథుడు



(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జులై 13: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రముఖ ప్రసిద్ధిగాంచినద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయానికి ఉప దేవాలయం. లక్ష్మీపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి ఆలయంలో ఆషాడ శుద్ధ ఆదివారం 7వ తేది నుండి 27వ తేదీ ఆషాడ శుద్ధ ఏకాదశి బుధవారం వరకు శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవం శ్రీ వైఖానస ఆగమ విధిగా దశావతార అలంకారాల లో భాగంగా 8వ రోజు స్వామివారు శ్రీ రామావతార అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు జైశ్రీ రామ్ జైశ్రీరామ్ అంటూ పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థానం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.



## భక్తులతో పోటెత్తిన చిన్న వెంకన్న ఆలయం

(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జులై 13:రాష్ట్ర దేవాలయంలో ఎంతో ప్రసిద్ధిగాంచినద్వారకాతిరుమల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిశేషాచల కొండపై పోటెత్తిన భక్తులు ఆషాడ మాసం అయినప్పటికీ శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి శుక్రవారం రాత్రి కాలినడకన వచ్చి స్వామివారి ఆలయ ప్రాంతాల్లో వేచి ఉన్నారు. ఉపరితల ద్రోణ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఏడుకొండలవాడా గోవిందా వెంకటరమణ గోవిందా అని గోవింద నామ స్మరణలతో ఉదయాన్నే కేశఖండన శాల క్యూలైన్లలో, ప్రసాదం క్యూలైన్లు,అల్టిమేట్ కళ్యాణమండపం భక్తులతో పోటెత్తింది.క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు అన్ని విభాగాలలో ఆలయ అధికారులు భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా దగ్గరుండి పర్యవేక్షించారు స్వామివారి పుణ్యక్షేత్రానికి.సుమారు 30 వేల మంది భక్తులు స్వామి. అమ్మవారిని దర్శించుకున్నారు.అని ఆలయ వర్గాలు తెలిపాయి. స్వామివారి నిత్య అన్నదాన ఆహారం వడ్డించడానికి పాల్గొనడానికి సేవలో పాల్గొన్న రాజమండ్రి వాస్తవ్యులు భీమవరం వాస్తవ్యులు ఉండి శ్రీ సత్య సాయి బాబా టెంపుల్ సేవ సభ్యులు వివిధ పట్టణాల నుండి అధిక సంఖ్యలో స్వామివారి సేవ అన్నదానం సేవ లో మహిళలు పాల్గొన్నారు.



## చిన్న వెంకన్న శ్రీవారి నిత్య అన్నదానానికి భక్తులు 1లక్ష 60వేలు విరాళాలు అందించారు

(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకా తిరుమల, జులై 13:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధి చెందినప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదానం ట్రస్ట్ కు తణుకు వాస్తవ్యులు గమిని నాగేశ్వరరావు 50 వేల 116 .రూపాయలు, ద్వారకాతిరుమల మండలం .పంగిడిగూడెం గ్రామానికి చెందిన. వడ్లమూడి వెంకటరత్నం రూ1లక్ష 10వేల500లు విరాళాలు ఆలయ ఆఫీస్ సిబ్బందికి అందజేశారు. నిత్యఅన్నదానం భక్తులకు అందించడం కోసం పాలుపంచుకున్న దాతలకు డిఇఓ, ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు అన్నదాన పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి స్వామివారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.



## చిన్న వెంకన్న శ్రీవారి సేవలో ఆయిల్ ఫామ్ డైరెక్టర్ సురేష్

(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జులై 13:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతోప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రముగా పేరుగాంచిన చిన్న వెంకన్న ఆలయానికి ఆయిల్ ఫామ్ డైరెక్టర్ కంచర్ల సురేష్ కుటుంబ సభ్యులు శనివారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలుకగా అనంతరం స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ డీఈవో. ఏఈఓ. స్వామివారి మెమొంటోను అందజేశారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం14,జూలై,2024

# ఆగ్రో పరిశ్రమలు పెట్టండి, వడ్డీ రాయితీ పొందండి - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 13

ఏలూరు జూలై 13 : రానున్న కాలం లో ఇథనాల్ మరియు బ్యాటరీ కార్లదే హవా అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ఎంపీ కార్యాలయంలో జిల్లా రైస్ మిల్లర్ల తో జరిగిన సమావేశం లో ఎంపీ మాట్లాడుతూ సేకరించిన ధాన్యానికి సకాలంలో రైతులకుసొమ్ము చెల్లించాలన్నారు. ఇథనాల్ పరిశ్రమలు నెలకొల్పాలని, ఇథనాల్ కలుపకుండా పెట్రోలు అమ్మటానికివీలులేదన్నారు. పరిశ్రమలు స్థాపించటానికి ముందుకు వచ్చేవారికి 10% పెట్టుబడితో 90% బ్యాంకు రుణాలు మంజూరు చేయిస్తానని, 50% వడ్డీ రాయితీ ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తీసుకొన్న రుణం 15 సంవత్సరాలలో తిరిగి చెల్లించవచ్చు అన్నారు. పెట్టుబడి మీద సబ్సిడీతో పాటు, తయారైన ఇథనాల్ ను పూర్తి భరోసాతో కొనుగోలు చేస్తామన్నారు.



ఒక కేపిడియల్ కు ఒక కోటి పెట్టుబడి,100 కేపీడియల్ కు 10 ఎకరాల స్థలం, కావాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అద్యక్షులు ఎన్ వి ఎస్ ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పైడిపాటి శ్రీనివాసరావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరాలు పై టూ టౌన్ పోలీసులు మెరుపు దాడి

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూలై.13.


ది. 13.7.2024 వ తేదీన రాత్రి గుడివాడ డీఎస్పీ అయిన P. శ్రీకాంత్ ఆదేశాలు మేరకు గుడివాడ llటౌన్ఇనస్పెక్టర్అయినMNదుర్గారావు పర్యవేక్షణలో గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారైన శ్రీ పి. నాగరాజు గుడివాడ ఆటోనగర్ ఐదో రోడ్డు నందుగల రావులపల్లి పార్థసారథి లారీ గ్యారేజ్ నందు కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుచున్నట్లు రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ వారి సిబ్బంది మరియు మధ్యవర్తులతో వెళ్లి సదరు గ్యారేజీ నందు డబ్బులు పణంగా పెట్టి కోత ముక్క అను పేకాట ఆడుతున్న ఇంటి రమేష్, కడగల రమేష్, బత్తిన



మహేష్, కట్టా వెంకటేశ్వరరావు, సాదిమి నరసింహారావు,మద్దినాగరాజు,బత్తులఆంజనేయులు, బత్తులవెంకటేశ్వరరావు, అను ఎనిమిది మంది వ్యక్తులను పేకాట ఆడుచుండగా పట్టుకుని విచారించగా వారిలో ఇంటి రమేష్ అనునతను వాళ్ల ఓనర్ కు చెందిన రావులపల్లి పార్థసారధి లారీ గ్యారేజ్ నందు వాళ్ల ఓనర్ కి తెలియకుండా పేకాట నిర్వహించినట్లుగా చెప్పినందున ఎస్సై వారందరినీ అరెస్టు చేసి పై ఎనిమిది మంది వద్ద నుండి 61,010 నగదును 8 సెల్ ఫోన్స్ ను మరియు 52 పేక ముక్కలను స్వాధీన పరుచుకుని వారందరినీ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.

పట్టణంలో ఎవరైనా పేకాటలు మొదలగు సంఘవిద్రోహ చర్యలు చేపట్టిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ll టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అయినా శ్రీ ఎం నాగ దుర్గారావు హెచ్చరించడమైనది

# ఇకపై నా కాళ్లకు దండం పెట్టొద్దు : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు



జనసముద్రంన్యూస్, జులై 13, మంగళగిరి.

ఇకపై తన కాళ్లకు దండం పెట్టొద్దని.. అలా చేస్తే తాను కూడా దండం పెడతానని సీఎం చంద్రబాబు అన్నారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా చంద్రబాబును కలిసేందుకు వచ్చిన కొందరు పార్టీ కేడర్ ఆయన కాళ్లకు దండం పెట్టారు. అయితే తన కాళ్లకు దండం పెట్టే సంస్కృతిని వీడాలని చంద్రబాబు సూచించారు. నాయకులకు పార్టీ శ్రేణులు, ప్రజలు దండం పెట్టొద్దన్నారు. తల్లిదండ్రులు, దేవుళ్ల కాళ్లకు మాత్రమే దండం పెట్టాలని సూచించారు

# మార్కెట్లో పారేసే కూరగాయలు తెచ్చి ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు పెడుతున్నారా

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూలై 13

ఇంటి పిల్లలకు అయితే ఇలా పెడతారా – ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులు అంటే మన బిడ్డలతో సమానంగా చూడాలి..": ప్రభుత్వ వసతి గృహ అధికారుల తీరుపై దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అసంతృప్తి.

లిఏలూరు జిల్లా పెదవేగి మండలం పెదవేగిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను శనివారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు స్థానిక నాయకులు, గురుకుల పాఠశాల సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గురుకుల పాఠశాల ఆవరణలోని పరిసరాలను స్వయంగా పరిశీలించారు.

పాఠశాల ఆవరణలో పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడం , తలుపులు లేని అధ్వాన్న స్థితిలో ఉన్న విద్యార్థుల స్నానాల గదులను చూసి చింతమనేని



ప్రభాకర్ పాఠశాల నిర్వాహకులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని వంట గదిలో పరిశీలించిన చింతమనేని ప్రభాకర్ నాణ్యతలేని కూరగాయలను సరుకులను గుర్తించారు. మార్కెట్లో తినడానికి పనికిరావంటూ పడేసే కూరగాయలను తీసుకువచ్చి కాంట్రాక్టర్లు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పంపిస్తుంటే వాటిని వండి పెట్టడం ఎంతవరకు సమంజసం అని అధికారులను సిబ్బందిని చింతమనేని ప్రశ్నించారు. ప్రభుత్వ వసతిగృహాల్లోని విద్యార్థులను తమ కుటుంబంలోని పిల్లలుగా భావించి వారికి అన్ని విధాల తోడ్పాటు అందించినప్పుడే అధికారులు తమ విధులకు న్యాయం చేసినట్లు అవుతుందని చింతమనేని ప్రభాకర్ సూచించారు. అనంతరం 10వతరగతి విద్యార్థులతో ఆయన ముఖా ముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..

తాను ఎమ్మెల్యేగా ఉండగా గతంలో ఇదే గురుకుల పాఠశాలకు అదనపు సెక్షన్లను పెంచుకోవడానికి అనుమతులు తీసుకు వచ్చినా కూడా గత వైసీపీ పాలకుల పాపం వల్ల ఆ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని త్వరలోనే అదనపు తరగతి గదుల నిర్మాణాలుతోపాటు నియోజకవర్గంలో అదనపు పాఠశాలల ఏర్పాటుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఈఐడీసీ డి ఈ కోటేశ్వరరావు, డి సి ఓ ఎన్ భారతి, ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వరరావు, టిడిపి మండల ప్రెసిడెంట్ బొప్పన సుధాకర్, గ్రామ సర్పంచి మేక కనకరాజు, నాయకులు తాత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతు కి నివాళులర్పించిన యాగంటి

జనసముద్రంన్యూస్, జులై 13,
పల్నాడు జిల్లా,దుర్గి మండలం.

మండలంలోని శ్యామరాజుపురం గ్రామానికి చెందిన కౌలు రైతు యంద్రపోతు రాజు వ్యవసాయం లో నష్టము వచ్చినందున ఆత్మ హత్య చేసుకోవటం జరిగింది. టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు వారి పార్థివదేహానికి నివాళులర్పించి, మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం చేసి, వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఈ విషయం మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి తెలియజేసి కూటమి



ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేలా కృషి చేస్తానని యాగంటి మల్లికార్జున రావు మాటిచ్చారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలో బాధపడాలో అర్థం కాని దౌర్భాగ్యం.

**♦అధికార పార్టీ బెదిరింపులకు ఓర్చుకొని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు కనుమరుగైపోతున్నారు.**

**♦వలసవాదులు ఊసరవెల్లిలా పొమ్మనకుండా పొగ పెడుతున్నారు.**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల్
ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 13

మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచింది ఈ గడిచిన కాలంలో గత ప్రభుత్వంలో పెత్తనం చెలాయించిన నాయకులు తిరిగి కాంగ్రెస్ పార్టీలో ప్యాకేజీ తీసుకొని పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో అధికారం చాలా ఇస్తున్నారు పార్టీ కోసంకష్టపడిపనిచేసినకార్యకర్తలుకనుమరుగైపోతు న్నారు ఆనాడు ఎలక్షన్లో టైంలో వారితో పోటీపడి పార్టీని గెలిపించుకుంటే కష్టపడి పనిచేసిన





కార్యకర్తలను తొక్కి కాంగ్రెస్ పార్టీలో చేరి అగ్రస్థానంలో పెత్తనం చేస్తున్నారు ఇక్కడ మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నా లేనట్టే ఏం జరిగినా చోద్యం చూస్తున్నాడు కాంగ్రెస్ పార్టీని కబ్జాచేసింది కాక ఏ మంత్రి దగ్గర చూసినా వాళ్లే ఏ నాయకుని దగ్గర చూసిన వాళ్లే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వాళ్లు మర్చిపోయిన కానరారు వారికి అంగ బలం అర్థ బలం స్థానిక ప్రజాప్రతినిధుల బలం పుష్కలంగా ఉన్నాయి మాకు ఎదురేలేదని అహం నువ్వు దూరాక సిద్ధ నాకేంటి సిగ్గు అన్నట్టుగా ఉన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యకర్తలే మా బలం కష్ట కాలంలో జండా మోసిన వాళ్లకి మా మద్దతు అంటున్నారు కానీ ఆచరణలో మాత్రం లేదు దయచేసి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన గుర్తించాలని స్థానిక ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యే కనకయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించుకుంటున్న బయ్యారం మండల కార్యకర్తలు

# 9వ వార్డులో విద్యుత్ మరియు నీటి సమస్యలు అడిగి తెలుసుకున్న కొమెర





జనసముద్రంన్యూస్, జులై 13, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని 9వ వార్డు లో నీటి సమస్య మరియు వీధి లైట్స్ లేక చీకటిలో నివసిస్తున్న ప్రజల విద్యుత్ సమస్యలను మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలుసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు 9వ వార్డు ప్రజలు పాల్గొన్నారు .

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన నాయకులు



జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 13

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్. ప్రీతమ్ ను కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల నాయకులు కలిశారు. శనివారం సాయంత్రం హైదరాబాదులో ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఎస్సీల అభివృద్ధికి తాను కృషి చేస్తానని వారికి ప్రీతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూమల్ల రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇందయ్య, కాంగ్రెస్ నాయకులు బానేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల సెల్ ఫోను షాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేడం నాగేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక

జనసముద్రంన్యూస్, జులై 13 ,
పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.



పట్టణంలోని సెల్ షాప్ ఓనర్స్ మరియు టెక్నీషియన్స్ మాచర్ల అధ్యక్షుడిగా మేడం నాగేశ్వరరావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా ఫారుక్, సెక్రటరీ గా వేణు, ట్రెజరర్ గా ఉమామహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ గా బి.రాజ్ కుమార్, గౌరవాధ్యక్షుడు గా బి. హనుమంతరావు ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు వారు మాట్లాడుతూ యూనియన్ బలపడాలంటే అందరూ తమ శక్తిమేర కృషిచేసి, ముందుకు తీసుకెళ్లాలని, ఎటువంటి సమస్యలు వచ్చిన ఒక కూటమిగా, ఒకే మాట మీద నిలబడి సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. తదుపరి కార్యవర్గ సభ్యులుగా మురళి, ఖాసీం వలి, రాజేష్, అంజి, కోటి, నాగార్జున, ఈ కార్యవర్గ సభ్యులు తమదైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం అధ్యక్షులు మేడం నాగేశ్వరరావు నీ దుశ్యాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొమ్మూరు బాలయ్య వర్ధంతి సందర్భంగా అన్న సంతర్పణ

రైల్వే కోడూర్ జన సముద్రం న్యూస్ జూలై 13:

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా భువనగిరి పల్లి గ్రామం, రాజంపేట మండలం వాస్తవ్యులు కీర్తిశేషులు కొమ్మూరు బాలయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని సుబ్బరత్న, కోడలు పద్మావతి, మనవడు గోవర్ధన్, చిన్న కొడుకు నాగ సుబ్రహ్మణ్యం, చిన్న కోడలు రెడ్డి ప్రవళిక, మనవడు నవనీత్ కుమార్, కుమార్తె సుబ్బరాయుడమ్మ, మనవరాలు మోక్షిత మరియు వారి కుటుంబ సభ్యులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమంలో వృద్ధులకు దివ్యాంగులకు అనాధ బాల బాలికలకు గొప్ప అన్నదానం జరిపించారు ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ కొమ్మూరు బాలయ్య కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపినారు ఇలాగే ఎవరైనా కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా



ప్రాంతాలకు అతీతంగా అన్నదానం జరిపించాలని అనుకున్నవారు ఎవరైనా ఒక వారం ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరుచున్నాము 9703105755, 9014184279,8501005384

# మాజీ కార్పొరేటర్ తండ్రి గుండెపోటుతో మృతి




మల్కాజ్గిరి
జనసముద్రం న్యూస్ జూలై 13:

అమీర్పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ మాజీ కౌన్సిలర్ రాఘవన్ (వెంకటరమణ) తండ్రి ఆదినారాయణ(82) శనివారం తెల్లవారుజామున గౌతమ్ నగర్ లోని ఆయన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. ఆదినారాయణ పార్థివ దేహానికి వివిధ పార్టీల కు చెందిన నాయకులు అభిమానుల తోపాటు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ ఉపేందర్ రెడ్డి ఆదినారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

# చేపలు వేటకు వెళ్లి యువకుడు మృతి విషాదంలో కుటుంబ సభ్యులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
బోనకల్, జూలై 13,



బోనకల్ మండలం బోనకల్ గ్రామానికి చెందిన మరీదులక్ష్మణ s/o నారాయణ అనే యువకుడు స్థానిక పంచాయతీ కార్యాలయం లో మల్టి పర్పస్ వర్కరుగా విధులు నిర్వహిస్తుండేవాడు రెండవ శనివారం సెలవు కావడంతో ఉదయం ఆళ్లపాడు వెళ్లే దారిలో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న మడుగులో చేపల వేటకు వల తీసుకోని వెళ్ళగా వల విసిరే క్రమంలో ప్రమాదవశాత్తు మడుగులో పడిపోయాడు.వల చిక్కుకోవడం వలన ఊపిరి ఆడక కేకలు వేయడం తో చుట్టుపక్కల చెల్లాల్లో పని చేసుకొనేవారు గమనించి కోన ఊపిరి తో కొట్టుకు లాడుతున్న లక్ష్మణ్ ను ఆసుపత్రి కి తరలిస్తుండగా మృతి చెందినట్లు సమాచారం జరిగిన సంఘటన పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి పంచనామా నిమ్మితం మధిర ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు సమాచారం.

# పల్నాడు జిల్లా కొత్త ఎస్పీగా శ్రీనివాసరావు నియామకం ఉత్తర్వులు జారీ చేసిన బీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్

జనసముద్రంన్యూస్, జులై 13, పల్నాడు జిల్లా.



పల్నాడు జిల్లా నూతన ఎస్పీ గా శ్రీనివాసరావు ను నియమిస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తూ పల్నాడు ఎస్పీ గా బదిలీ అయ్యారు. ఇప్పటివరకు పల్నాడు జిల్లా ఎస్పీ గా విధులు నిర్వహించిన మల్లికా గార్గ్ ను విజయనగరంలోని ఏపీఎస్పీ 5వ బెటాలియన్ కమాండెంట్ గా బదిలీ చేశారు.

# బదిలీపై వెళ్లిన గురుకుల ప్రిన్సిపాల్ బత్తుల కుమారస్వామికి ఘనంగా వీడ్కోలు.

## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గా లచ్చయ్య నియామకం.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 13 జూలై

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోగల జమ్మికుంట ఆవాస ప్రాంతంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ బత్తుల కుమారస్వామి సాధారణ బదిలీలో భాగంగా శనివారం రోజున వర్ధన్నపేట కు బదిలీ కావడం జరిగింది. ఆయన స్థానంలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ నుండి సి.హెచ్.లచ్చయ్య (ప్రిన్సిపాల్) బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

ఇరువురికి ఒకే సమయంలో అటు వీడ్కోలు..ఇటు స్వాగత సుమాంజలులు తెలియజేశారు.

ఈసందర్భంగా బత్తుల కుమారస్వామి మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమని భావించారు.

సుమారుగా ఏడు సంవత్సరాల సేవాకాలాన్ని ఈ జమ్మికుంట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల కళాశాలలో సేవలందించడం నా







అదృష్టంగా భావిస్తున్నాను.

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా మంచి మానసిక పరిపక్వత కలిగి ఉండాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గాన్ని అన్వేషించుకొనిజీవితంలోరాణించాలని విద్యార్థులకు హితోపదేశం చేశారు. పరిసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడుతమనడవడిలోమార్పులుచేసుకోవాలని ,సమయ స్ఫూర్తితో పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యాలకు అనుగుణంగా విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ బదిలీ వీడ్కోలు సమావేశంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాల సిబ్బంది పీడి సుమన్, పి.ఇ.టి రాజేందర్, ఏసిటి స్టాలిన్, రవి, లక్ష్మణ్, నైట్ వాచ్ మెన్ మారపెల్లి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు బియ్యం కొంటే కేసు నమోదు

- ప్రక్క దారి పడుతున్న రేషన్ బియ్యం
- కార్డు దారులు బియ్యం అమ్మితే కార్డు రద్దు.
- హనుమంతు శ్రీనివాసు గౌడ్ ,డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లై.



జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :13

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని దేవరకొండ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ శనివారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పక్కా సమాచారం మేరకు దేవరకొండ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ పరిసర ప్రాంతంలో నుండి ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ బియ్యని పట్టణానికి చెందిన తేలుకుంట్ల రమేష్ కొనుగోలు చేసినట్లు నిర్ధారించారని అన్నారు. ఆటోలో సుమారు14 బస్తాలలో (6 క్వింటాళ్ల) రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించి , ఆటో సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దేవరకొండ నుంచి చారగొండకి రేషన్ బియ్యం రవాణా చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని రవాణా చేసినా, కొనుగోలు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.నిరుపేదలకు చెందాల్సిన పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా ఎవరైనా తరలిస్తే వారి పెట్టిన చర్యలు తీసుకుంటామని అన్నారు.రేషన్ డీలర్లు ఎవరైనా కార్డుదారుల వద్ద బియ్యం కొంటె వారిపై కేసు నమోదు చేస్తామని, కార్డుదారులు బియ్యం తీసుకొని దళారులకు అమ్మినట్లయితేవారికార్డురద్దుచేస్తామనిహెచ్చరించారు. సివిల్సప్లైరేషన్షాపులపైవిస్తృతమైనతనిఖీలుచేయబడుతు ఒదని,బియ్యం అక్రమ రవాణా చేసే వ్యక్తులు ఈ రకమైన వ్యాపారాన్ని వెంటనే మానుకోవాలని, బియ్యం అక్రమ రవాణాల పలు కేసులు నమోదైన వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.13,

భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి,జనసముద్రం న్యూస్ :

బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు తిక్క నరేష్-భాగ్యరేఖల కుమారులు దీక్షిత్ బాబు,తన్విత్ సాయి,కుమార్తే రవిత్రేయిని నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్.ఇట్టి కార్యక్రమంలో పొట్ట సత్తయ్య,పొట్ట నవీన్ కుమార్,దేవరుప్పుల శ్రీధర్,గొలనుకొండ భాస్కర్,ఒగ్గు నాగరాజు,గోసుకొండ మహేష్ బాబు,పొట్ట మనోహర్,పొట్ట మహేష్,భాస్కర్,టిల్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా కాకాని తరుణ్ సేవలు ప్రశంసనీయం





విజయవాడ ప్రతినిధి,ఎన్టీఆర్ జిల్లా,

విజయవాడ,జనసముద్రం న్యూస్,జూలై 13

డాక్టర్ తరుణ్ కాకాని, ప్రముఖ BJP AP నాయకులు,CEO, ABC- అమరావతి బోటింగ్ క్లబ్, AP స్టేట్ రోయింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, NTRజిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు, ఖేలో ఇండియా సభ్యుడు-దక్షిణ భారతదేశం, బాల భారతి సంస్కృత శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ ద్వారా సత్కరించబడుతోంది సంఘ్ (RSS) అనుబంధ సంస్థ చ సంస్కృతభారతి , న్యూఢిల్లీ . కార్యక్రమానికి ముఖ్య అతిథి శ్రీ ఎస్వీ రామారావు, ఈవో, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారల మరియు తిరుపతి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ మూర్తి జీతో పాటు ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ మరియు ఇతర విహెచ్పి పెద్దలు పాల్గొన్నారు. తన వంతుగా ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం అందచేసారు కాకాని. అంతకముందు సిద్దార్థ కళాశాలలో జరిగిన RSS వారి గురుపూజ్యోత్సవ కార్యక్రమం లో సైతం పాల్గొని వితరణ అందచేశారు. హిందూ ధర్మం కోసం కృషి చేస్తున్న ర్స్ మరియు అనుబంధ సంస్థలకు కాకాని తరుణ్ అండగా ఉండటం అభినందనీయం అని పలువురు కొనియాడారు. ఏబీవీపీ. స్టూడెంట్ ర్యాలీ లో సైతం పాల్

# కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు దగా పాలన:బిఆర్ఎస్





యాదాద్రి భువనగిరి జిల్లా

జూలై.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద వీధి వ్యాపారస్తుల కోసం చేపట్టిన ఇంటిగ్రేటెడ్మార్కెట్ను అందుబాటులోకి తీసుకురావాలని వీది వ్యాపారస్తుల కోసం మౌలిక వసతులు కల్పించి ఉపాధి కోల్పోకుండా వీధి వ్యాపారస్తులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు ఏవి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ది ప్రజా పాలన కాదు దగా పాలన కొనసాగుతుందని,భువనగిరిలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ,కౌన్సిలర్ పంగరెక్క స్వామి మరియు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# గైనకాలజిస్టును నియమించాలి



జన్నారం మండల విలేఖరి,

జన సముద్రం న్యూస్, జూలై 13

జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ డాక్టర్ ను నియమించాలని ఐద్వా మహిళా సంఘం మంచిర్యాలజిల్లాఅధ్యక్షురాలుపోతు విజయ శంకర్ కోరారు. శనివారం సాయంత్రం జన్నారంలో ఆమె మాట్లాడుతూ జన్నారం మండలం నాలుగు జిల్లాలకు వెళ్లే ప్రధాన సరిహద్దులో ఉంది. దీంతో జన్నారంతో పాటు పరిసర మండలాలకు చెందిన రోగులు, గర్భిణీ మహిళలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య చికిత్సలు పొందుతున్నారన్నారు. అయితే మహిళా గైనకాలజిస్ట్ లేకపోవడంతో గర్భిణీలను మంచిర్యాల, జగిత్యాల ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారని, ఆ సమయంలో మార్గమధ్యంలోనే గర్భిణి మహిళలు మార్గమధ్యంలోని డెలివరీ అయిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జన్నారం ప్రభుత్వాసుపత్రిలో గైనకాలజిస్ట్ ను నియమించాలని ఆమె కోరారు.


# మాజీ జడ్పీటిసికి సన్మానం



జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 13

జన్నారం మండల మాజీ జడ్పీటిసి ఎర్ర చంద్రశేఖర్ ను విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం నాయకులు సన్మానించారు. ఎర్ర చంద్రశేఖర్ జడ్పీటిసిగా పదవీకాలం ముగిసింది. దీంతో శనివారం సాయంత్రం జన్నారం పట్టణంలో మాజీ జడ్పీటిసి ఎర్ర చంద్రశేఖర్ ను వారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కడార్ల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మదిర ఆజాద్ రోడ్ లో గుంటలు తీసి వదిలేసినారు ఇబ్బంది పడుతున్న వాహనదారులు ప్రజలు





జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 13

మెయిన్ రోడ్ తర్వాత ఎక్కువ ట్రాఫిక్ గా ఉండే ప్రాంతాలలో ఒకటి ఆజాద్ రోడ్డు గుంటలు తీసి రోడ్డు రిపేరు లేట్ చేయడం వల్ల రోజు ఈ రోడ్డులో నుంచి వెళ్లే కార్లు బైకులలో చాలామంది వాహనదారులు

ఈ గుంటలో పడి ఇబ్బంది పడుతున్నారు ఎక్కువ ట్రాఫిక్ ఉన్నప్రాంతాలలోరోడ్లుతొందరగారిపేర్చేసివాహనదారుల కుఇబ్బందికలగకుండాచూడాలనిప్రజలుకోరుకుంటున్నా రు వెంటనే రోడ్డును బాగు చేసి వాహనదారులకి ప్రజలకి ఇబ్బంది కలగకుండా చేయాలని కోరుకుంటున్న ఆజాద్ రోడ్డు వాసులు

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహెూత్సవ కార్యక్రమం



జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :13

ఉదయం 10 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నూతన కార్యవర్గం గౌరవాధ్యక్షులు గురుస్వామి చిలువేరు చంద్రమౌళిఅధ్యక్షతన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆలయ పూజారి గోవర్ధన చార్యులు చే ఆశీర్వచన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం అధ్యక్షులు పెండ్కర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కార్యవర్గ సమావేశంలో కార్యవర్గ సభ్యులందరూ పాల్గొంటూ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు

ఈ కార్యక్రమంలో కార్యదర్శి సోమ నరేందర్ కోశాధికారి చిలువేరు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు బుడిగే రవీందర్ గౌడ్ ,రాచమల్ల వెంకటేశ్వర్లు( Rvt) ,నీలా రవి కుమార్, పగిడిమర్రి రఘురాములు ,నక్క వెంకటేష్ యాదవ్ ,గార్లపాటి ఎల్లయ్య, నేలాంటి ధనంజయ , బెజవాడ నరేందర్, కొత్త సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు సముద్రాలు నరహరి, జైపాల్ రెడ్డి, మాధవరెడ్డి ,చీదెల వెంకటేశ్వర్లు, నీల సంజీవ్ కుమార్ ,కృష్ణ, గోవింద శేఖర్ , గోపర్ల శీను ,చేరుపల్లి బాలరాజు ,పాంపాటి శ్రీధర్, నెలంటి వెంకన్న ,వనం చంద్రమౌళి టీచర్ ,కర్నాటి పురుషోత్తం ,ముత్యాల రవి, పులిజాల సన్నీ ,మహిళా సభ్యులు మాదిని సంధ్యారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు వాసి సుజాతకు హైకోర్టులో ప్రాతినిధ్యం



జనసముద్రం న్యూస్ ప్రతినిధి,చింతకాని,జూలై13:

హైదరాబాదులోనివాసంఉంటున్నచింతకాని మండలంప్రొద్దుటూరు గ్రామవాసి కూరపాటి సుజాత ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున హైకోర్టులో ప్రాతినిధ్యం వహించేందుకు 11 మందిని హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ గా నియమిస్తూ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో ప్రొద్దుటూరు గ్రామవాసి కూరపాటి సుజాత ఒకరు

# బాలికల కోసం ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలి - జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం జూలై 13:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు అందిస్తున్నసౌకర్యాలనువినియోగించుకొని చక్కగా చదువుతూ అత్యున్నత స్థాయిలో రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలకం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ సూచించారు.ఈరోజు ఉదయం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలోని కేజీబీవీ ని సందర్శించిన డిఇఓ సోమశేఖర్ శర్మ కేజీబీవీ విద్యార్థినులకు గణితం, ఫిజిక్స్ పాఠాలను బోధించారు. ప్రస్తుత పోటీ ప్రపంచం రాణించాలంటే ఫిజిక్స్ గణితాలపై చక్కని పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

అనంతరం పాఠశాల ఉపాధ్యాయినులు , ఎస్ ఓ లతో మాట్లాడి పాఠశాల సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. పాఠశాలలో అవకాశం ఉన్న మేరకు కూరగాయలు, పండ్ల మొక్కలను నాటాలని సూచించారు. పాఠశాలలో అదనంగా ఉన్న ఫర్నిచర్ ను అవసరమైన పాఠశాలకు తరలించాలని ఎస్ఓ కు సూచించారు అనంతరం పాఠశాల సివిల్ కాంట్రాక్టర్ తో మూడు రోజుల్లో గా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా విద్యుత్ అధికారులతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమీక్షా సమావేశం.



జనసముద్రం న్యూస్ ఏలూరు.

జిల్లా. టౌన్ రిపోర్టర్ జులై 13

ఏలూరు పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలో ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ గారు విద్యుత్ అధికారులతోసమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

. రాజధాని అమరావతి సమీపంలో ఏలూరు కేంద్రంగా పరిశ్రమల జోన్ వస్తుంది. కావున దానికి కావాల్సిన విద్యుత్ ప్రతిపాదనలు తయారు చేసి పంపాలి అని అధికారులకు ఆదేశించడం జరిగింది.

జిల్లాలో విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జరిచేసారు. ఇతర సమస్యలు అడిగితెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఎస్ఇ సాల్మన్ రాజు, ఇఇ రాధాకృష్ణ, డి ఇ నటరాజన్ మరియు పలువురు డివిజనల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎలిమినేటి జంగారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.13)

జనసముద్రం న్యూస్ మోటకొండూరు మండల ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి మేడారంలో కొలువైన వన దేవతలు,కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగు బంగారం అయిన సమ్మక్క తల్లి,సారలమ్మ తల్లుల గద్దెలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎలిమినేటి జంగారెడ్డి మాట్లాడుతూ ఎంతో పరమ పవిత్రమైన ఈ ప్రాంతంలో వెలిసిన సమ్మక్క తల్లిని,సారలమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.జంపన్న వాగులో స్నానాలు చేసి అమ్మ వార్ల గద్దెలను భక్తి శ్రద్ధలతో పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని స్వచ్ఛం గల్ల తల్లులు సమ్మక్క,సారలమ్మ అని అన్నారు.నమ్మి కొలిస్తే వెంట నడిచే తల్లులను నిత్యం స్మరించుకోవాలని అన్నారు.ములుగు జిల్లాకి సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram